మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్స్క్రైబ్, లైక్.

https://www.sreechakranews.com

# శ్రీచక్ర


SREECHAKRA TELUGU DAILY

విలేకరులు కావలెను
శ్రీచక్ర
ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని జిల్లాలు, తాలుకా, మండలాల్లో శ్రీచక్ర తెలుగు దినపత్రికలో SREECHAKRA NewsTV లో వార్తల సేకరణకు విలేకరులు కావలెను. జర్నలిస్టుగా రాణించాలనుకునేవారికి అవకాశం.. ఆసక్తి గల వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
మీ..
డాక్టర్ హరినాథరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్
9848334101
8333000509

సంపుటి 10 | సంచిక 119 | కర్నూలు | ఆదివారం 25 మే 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

## నైరుతి రుతుపవనాల ఎంట్రీ.. ఇక వానలే వానలు



అమరావతి, మే 24(శ్రీచక్ర) : నైరుతి రుతుపవనాలకు సంబంధించి ఐఎండీ గుడ్‌న్యూస్ చెప్పింది. సాధారణంగా నైరుతి రుతుపవనాలు జూన్ మొదటి వారంలో కేరళలోకి ప్రవేశిస్తాయి. కానీ జూన్‌లో రావాల్సిన రుతుపవనాలు ముందుగానే కేరళలో ప్రవేశించినట్లు ప్రకటించింది వాతావరణ శాఖ. ఐఎండీ ప్రకారం నైరుతి రుతుపవనాలు కేరళలో ప్రవేశించినట్లు వెల్లడించింది. సాధారణ తేదీ కంటే ఎనిమిది రోజుల ముందుగానే నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకాయని పేర్కొంది. దాదాపు 16 ఏళ్ల తర్వాత నైరుతి రుతుపవనాలు ముందుగానే కేరళలో ప్రవేశించాయి.గతంలో 2009వ సంవత్సరం మే 23న ఇలానే ముందుగానే ప్రవేశించినట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. దీంతో తెలుగు రాష్ట్రాల్లో ఈ ఏడాది ముందుగానే వర్షాలు కురిసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక ఎనిమిది రోజుల ముందుగా నైరుతి రుతుపవనాలు వచ్చేసిన తరుణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరో రెండు మూడు రోజుల్లో వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. జూన్ రెండో వారంలో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు పడే ఛాన్స్ ఉందని వాతవారణ శాఖ పేర్కొంది.గడిచిన ఐదు సంవత్సరాల్లో రుతుపవనాలు మే చివరన, లేదా జూన్ మొదటి వారంలో కేరళకు వచ్చాయి.

# డిజిటల్ మౌలిక సదుపాయాలకు ఆదర్శంగా ఏపీ

ఢిల్లీ:(శ్రీచక్ర) స్వర్ణాంధ్ర విజన్ 2047 ద్వారా 2029 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయడమే లక్ష్యంగా ఉన్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. పీ 4 ద్వారా ఈ లక్ష్యాన్ని చేరుకునేందుకు బలంగా సంకల్పించామని తెలిపారు. వికసిత్ భారత్ 2047 సాకారంలో ఏపీ ముందుందని పేర్కొన్నారు. ఇవాళ(శనివారం) ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన జరిగిన నీతి ఆయోగ్ సమావేశంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వృద్ధిరేటు, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, రెండో, మూడో శ్రేణి నగరాల అభివృద్ధి వంటి వివిధ అంశాలపై చర్చించారు. నీతి ఆయోగ్ సమావేశంలో ఏపీ అభివృద్ధికి సంబంధించిన అంశాలను ప్రస్తావిస్తూ బ్లూ ప్రింట్ ప్రజెంటేషన్ ద్వారా సీఎం చంద్రబాబు వివరించారు.భారతదేశం ఆర్థిక వ్యవస్థ గత పదేళ్లలో 10వ స్థానం నుంచి 4వ స్థానానికి చేరుకుందని, త్వరలోనే 3వ స్థానానికి వెళ్తుందని సీఎం చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. డిజిటల్ ఇండియా, జీఎస్టీ, స్టార్టప్ ఇండియా, పీఎం గతిశక్తి, జల జీవన్ మిషన్ వంటి జాతీయ సంస్కరణలు అభివృద్ధికి దోహదం చేశాయని వివరించారు. ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ద్వారా ప్రతి కుటుంబానికి అందుతున్న లబ్ధిని ఏపీ ప్రభుత్వం డిజిటల్‌గా ట్రాక్ చేస్తోందని తెలిపారు. వన్ ఫ్యామిలీ? వన్ ఎంట్రప్రెన్యూర్ కార్యక్రమం ద్వారా నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల పెంపునకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త వచ్చేలా పాలసీలు తీసుకువచ్చామని, 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్‌ఎంఈ పార్కులు, వన్ డిస్ట్రిక్ట్ వన్‌పార్క్‌ను ప్రవేశపెడుతున్నామని సీఎం చంద్రబాబు వెల్లడించారు.ఏపీలో టెక్నాలజీ అభివృద్ధి చేపడుతున్న కార్యక్రమాలను కూడా సీఎం చంద్రబాబు సమావేశంలో లేవనెత్తారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లులో డ్రోన్ సిటీ, అమరావతి రాజధానిలో క్వాంటమ్ వ్యాలీ, విశాఖపట్నంలో బయోమెడికల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్ ద్వారా టెక్నాలజీ ఆధారిత అభివృద్ధికి ఏపీ మార్గం వేస్తోందని అన్నారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా విశాఖపట్నాన్ని అభివృద్ధి చేస్తున్నామని, విశాఖపట్నం మోడల్‌ను అమరావతి, తిరుపతి, కర్నూలుకు విస్తరించేలా కేంద్రం సహకరించాలని కోరారు. డిజిటల్ గవర్నరెన్సులో గూగుల్ ఏఐ టెక్నాలజీ



వినియోగిస్తున్నామని చెప్పుకొచ్చారు. ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ బెనిఫిట్ డిజిటల్ పాస్‌బుక్ క్రియేట్ చేస్తున్నామని వివరించారు. టాటా ఇన్నోవేషన్ హబ్, ఏఐ ఆధారిత పాలన ద్వారా రాష్ట్రం స్టార్టప్‌లకు, ఉద్యోగ సృష్టికి మార్గదర్శకంగా మారిందని అభిప్రాయం వ్యక్తం చేశారు.సర్క్యులర్ ఎకానమీ, అభివృద్ధి వికేంద్రీకరణ, మిషన్ కర్మయోగి వంటి కార్యక్రమాల ద్వారా సమగ్రాభివృద్ధిని ఆంధ్రప్రదేశ్ సాధిస్తోందని తెలిపారు.ఏపీ అభివృద్ధికి ఉపకరించే మూడు కీలక అంశాలను గురించి సీఎం చంద్రబాబు ఈ సమావేశంలో ప్రస్తావించారు. పెట్టుబడులు, తయారీ, ఎగుమతులు, ఉద్యోగ సృష్టి వంటి అంశాలపై దృష్టి సారించి, పీపీపీ ప్రాజెక్టులకు కేంద్రం వయోబిలిటీ గ్యాప్ ఫండింగ్‌కు మద్దతుగా ఉండటం ద్వారా జీడీపీ వృద్ధికి దోహదపడుతుందని అన్నారు. అదేవిధంగా ప్రస్తుతం ప్రపంచంలోని చాలా దేశాలు జనాభా లేమి సమస్యతో ఇబ్బందులు పడుతున్నాయని, తద్వారా అభివృద్ధిపై ప్రభావం పడే అవకాశం ఉందని చెప్పారు. కానీ భారతదేశానికి ఉన్న జనాభా కలిసి వచ్చే అంశమని అన్నారు. పాపులేషన్ మేనేజ్‌మెంట్ ద్వారా దేశంలో వృద్ధుల శాతాన్ని తగ్గించుకునే అవకాశం ఉందని చెప్పారు. ఈ ఉద్దేశంతోనే స్థానిక ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన రద్దు, మాతృత్వ సెలవులు పెంపునకు ఏపీ ప్రభుత్వం చర్యలు తీసుకుందని గుర్తుచేశారు. అదే విధంగా కృత్రిమ మేధ, క్వాంటమ్ కంప్యూటింగ్, డ్రోన్లు, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు వినియోగంతో పాలనలో వేగం పెం చడమే కాకుండా, పౌర సేవలను విరివిగా అందించవచ్చని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.స్వర్ణ ఆంధ్ర విజన్ 2047 ద్వారా ఆంధ్రప్రదేశ్ ఆవిష్కరణలు, డిజిటల్ మౌలిక సదుపాయాలు, స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలతో జాతీయ అభివృద్ధికి దోహదపడేలా ఆదర్శంగా నిలుస్తుందని ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు స్పష్టంచేశారు. భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 100 ఏళ్లు పూర్తి చేసుకునే నాటికి దేశ లక్ష్యాలకు అనుగుణంగా. ..మార్గదర్శకత్వం వహించేలా ఏపీ ముందుండి నడవడానికి సిద్ధంగా ఉందని సీఎం చంద్ర బాబు పునరుద్ఘాటించారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో మరణించిన అమాయకులకు ఈ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నివాళులు అర్పించారు. సాయుధ బలగాలు చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయవంతమైందని కొనియాడారు. యుద్ధ వాతావరణం నెలకొన్న సంక్షోభ సమయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ధైర్యంగా నాయకత్వం వహించారని సీఎం చంద్రబాబు ప్రశంసించారు.నీతి ఆయోగ్ సమావేశంలో ఏపీ అభివృద్ధికి సంబంధించిన అంశాలను ప్రస్తావిస్తూ బ్లూ ప్రింట్ ద్వారా సీఎం చంద్రబాబు వివరించారు.

## గత ప్రభుత్వం ఛీత్కారాలను మర్చిపోయారా.. డిప్యూటీ సీఎం పవన్ పేషీ..



అమరావతి, మే 24:(శ్రీచక్ర) తెలుగు చిత్ర పరిశ్రమపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కార్యాలయం సంచలన ప్రకటన విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావస్తున్నా.. తెలుగు సినిమా సంఘాల ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని మర్యాదపూర్వకంగా కలిశారా అని పవన్ పేషీ ప్రశ్నించింది. గత ప్రభుత్వం సినిమా రంగంవారిని, అగ్ర నటులను ఛీత్కరించిన తీరును గుర్తు చేసింది. ఇకపై ప్రభుత్వంతో వ్యక్తిగత చర్చలు ఉండవని, సినిమా సంఘాల ప్రతినిధులే రావాలని స్పష్టం చేసింది. ' కూటమి ప్రభుత్వం వ్యక్తులను కాదు.. సినిమా రంగం అభివృద్ధినే చూస్తుంది. ఏపీలో తెలుగు సినిమా రంగానికి పరిశ్రమ హోదా కల్పించి, అభివృద్ధి చేయాలని.. ఈ రంగంలో ఉన్నవారి గౌరవమర్యాదలకు భంగం వాటిల్లకుండా చూస్తుంటే.. తెలుగు సినీ రంగంలో ఉన్నవారికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పట్ల కనీస మర్యాద, కృతజ్ఞత కనిపించడం లేదు. ఎన్.డి.ఏ. కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావస్తున్నా గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని తెలుగు సినిమా సంఘాలు కనీసం ఒకసారి కూడా మర్యాదపూర్వకంగా కలవలేదు.కేవలం తమ చిత్రాల విడుదల సందర్భంలో ప్రభుత్వం ముందుకు రావడం మినహా, చిత్ర రంగం అభివృద్ధి కోసం సంఘటితంగా రాలేదు. అందరూ కలసి రావాలి అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించినా సానుకూలంగా స్పందించలేదు. తెలుగు సినిమా రంగంలోని అగ్ర నటులను, సాంకేతిక నిపుణులను గత ప్రభుత్వం ఛీత్కరించి.. ఇక్కట్ల పాలు చేసిందో తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి, నిర్మాతల మండలి, మూవీ ఆరిస్ట్స్ అసోసియేషన్ లాంటి సంఘాలు మరిచిపోయినట్లు ఉన్నాయి.రూ.కోట్ల రూపాయల పెట్టుబడులతో రూపొందే చిత్రాలకు అన్ని విధాలా ప్రోత్సాహం ఇవ్వడంతోపాటు, సృజనాత్మకత ముడిపడిన ఈ వ్యాపారంలో ఉన్నవారి గౌరవ మర్యాదలకు భంగం వాటిల్లకూడదు. గత ప్రభుత్వం వ్యక్తులను చూసి పనులు చేసేది. కక్ష సాధింపులకు దిగేది. తమకు నచ్చనివారి సినిమాల విడుదల సమయంలో తహసీల్దార్లను థియేటర్ల దగ్గర నియమించి ఎన్ని ఇబ్బందులు పెట్టిందో నిర్మాతలు మరచిపోతే ఎలా? ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చెప్పిన విధంగానే కూటమి ప్రభుత్వం వ్యక్తులను చూడలేదు.అక్కినేని నాగార్జున కుటుంబానికి చెందినవారి చిత్రం విడుదలైనప్పుడు సైతం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తగిన విధంగా ప్రోత్సహించింది. వ్యవస్థ బాగుండాలి, దానిపై ఆధారపడ్డవారు సినిమా విడుదల సమయంలో వ్యక్తిగతంగా వచ్చి అర్జీలు ఇచ్చి, టిక్కెట్ ధర పెంచమని కోరడం ఎందుకు.. అందరూ కలసి వచ్చి ప్రభుత్వంతో స్పష్టంగా చర్చించమని పవన్ కల్యాణ్ గారు సూచించారు

## మీ రాష్ట్రంలో కనీసం ఒక వరల్డ్ క్లాస్ టూరిస్ట్ ప్లేస్ డెవలప్ చేయండి: ప్రధాని మోదీ

న్యూఢిల్లీ(శ్రీచక్ర): మీమీ రాష్ట్రాల్లో కనీసం ఒక్కో వరల్డ్ క్లాస్ టూరిస్ట్ ప్లేస్ ఏర్పాటు చేయండని దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ప్రధాని మోదీ సూచించారు. సదరు పర్యాటక కేంద్రాన్ని ప్రపంచ ప్రమాణాల ప్రకారం అభివృద్ధి చేయాలని మోదీ అన్నారు. మనం కలిసి పనిచేస్తే ఏదీ అసాధ్యం కాదన్న ప్రధాని మోదీ.. కేంద్ర రాష్ట్రాలు కలిసి చేస్తే ఏ లక్ష్యం అసాధ్యం కాదని నొక్కి చెప్పారు. ఇవాళ (శనివారం) ఢిల్లీలో నిర్వహించిన నీతి ఆయోగ్ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు.'వికసిత్ రాజ్య ఫర్ వికసిత్ భారత్‌ఏ2047' అనే అంశంపై నేడు (మే 24)న న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన 10వ నీతి ఆయోగ్ పాలక మండలి సమావేశానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షత వహించారు."మనం అభివృద్ధి వేగాన్ని పెంచాలి. కేంద్రం, అన్ని రాష్ట్రాలు కలిసి వచ్చి టీం ఇండియా లాగా కలిసి పనిచేస్తే, ఏ లక్ష్యం అసాధ్యం కాదు" అని నీతి ఆయోగ్ 10వ పాలక మండలి సమావేశానికి అధ్యక్షత వహించిన మోదీ అన్నారు.'వికసిత్ రాజ్య ఫర్ వికసిత్ భారత్‌ఏ2047' అనే థీమ్‌తో ఈ పాలక మండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో, 'వికసిత్ భారత్'(అభివృద్ధి చెందిన భారతదేశం)ప్రతి భారతీయ పౌరుడి లక్ష్యమని ప్రధానమంత్రి నొక్కి చెప్పారు. "ప్రతి రాష్ట్రం వికసిత్ అయినప్పుడు, భారతదేశం వికసిత్ అవుతుంది. ఇది 140 కోట్ల మంది పౌరుల ఆకాంక్ష" అని మోదీ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ ప్రమాణాల ప్రకారం తమ రాష్ట్రంలో కనీసం ఒక టూరిజం డెస్టినేషన్ (పర్యాటక గమ్యస్థానానం) అభివృద్ధి చేయాలని మోదీ అన్నారు. "రాష్ట్రాలు ప్రపంచ ప్రమాణాలకు సమానంగా, అన్ని సౌకర్యాలు, మౌలిక సదుపాయాలను అందించడం ద్వారా ప్రతి రాష్ట్రంలో కనీసం ఒక పర్యాటక గమ్యస్థానాన్ని అభివృద్ధి చేయాలి. ఒక రాష్ట్రం ఒక ప్రపంచ గమ్యస్థానం కావాలి. ఇది పొరుగున ఉన్న నగరాలను పర్యాటక ప్రదేశాలుగా అభివృద్ధి చేయడానికి కూడా దారితీస్తుంది" అని మోదీ అన్నారు.'దిల్ సే రిష్త బనాయా' అని చెప్పిన ప్రధాని.. ఈశాన్య భారతం ఇప్పుడు భారతదేశ వృద్ధిలో ముందంజలో



ఉందన్నారు. మహిళలను శ్రామిక శక్తిలో మరింతగా చేర్చాలని కూడా ప్రధానమంత్రి పిలుపునిచ్చారు. "వారు శ్రామిక శక్తిలో గౌరవంగా కలిసిపోయేలా మనం చట్టాలు, విధానాలను రూపొందించాలి" అని ఆయన అన్నారు."అమలు చేయబడిన విధానాలు సామాన్య పౌరుల జీవితాల్లో మార్పును తీసుకువచ్చే విధంగా మనం పని చేయాలి. ప్రజలు మార్పును గ్రహించినప్పుడు మాత్రమే, అది మార్పును బలోపేతం చేస్తుంది. మార్పును ఒక ఉద్యమంగా మారుస్తుంది. 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి ఒక బృందంగా మనకు గొప్ప అవకాశం ఉంది" అని ప్రధాన మంత్రి అన్నారు.నీతి ఆయోగ్ అత్యున్నత సంస్థ అయిన పాలక మండలిలో అన్ని రాష్ట్ర ముఖ్యమంత్రులు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు, అనేక మంది కేంద్ర మంత్రులు ఉన్నారు. ప్రధాన మంత్రి మోదీ దీనికి చైర్‌పర్సన్. ఆపరేషన్ సింధూర్ తర్వాత అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లతో ప్రధాన మంత్రికి ఇది మొదటి కీలక సమావేశం. కాగా, న్యూఢిల్లీలో ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన ఈ నీతి ఆయోగ్ సమావేశానికి కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య హాజరు కాలేదు.

## రాహుల్ గాంధీకి షాకిచ్చిన కోర్టు..

### నాన్-బెయిలబుల్ వారెంట్ జారీ

న్యూఢిల్లీ: ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీకి జార్ఖండ్‌లోని చైబాసాలోని ఎంపి-ఎమ్మెల్యేల కోర్టు షాకిచ్చింది. ఆయనపై నమోదైన పరువు నష్టం కేసులో నాన్-బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. జూన్ 26న ఆయన కోర్టు ముందు వ్యక్తిగతంగా హాజరు కావాలని ఆదేశించింది. 2018లో జరిగిన కాంగ్రెస్ ప్లీనరీ సమావేశంలో హోంమంత్రి అమిత్ షాపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై బిజెపి నాయకుడు ప్రతాప్ కటియార్ పరువు నష్టం పిటిషన్ వేశారు.రాహుల్ గాంధీ తన ప్రసంగంలో హత్య ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి కూడా బిజెపి అధ్యక్షుడు అయ్యే అవకాశం ఉందని చేసిన వ్యాఖ్యలు బిజెపి సభ్యులకు పరువు నష్టం కలిగించేలా ఉ ందని కటియార్ జూలై 9, 2018న చైబాసాలోని చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ( కోర్టులో ఫిర్యాదు చేశారు. అయితే, జార్ఖండ్ హైకోర్టు సూచన మేరకు, పరువు నష్టం కేసును ఫిబ్రవరి 2020లో రాంచీలోని ఎంపి-ఎమ్మెల్యే కోర్టుకు బదిలీ చేశారు. చివరికి ఈ కేసును చైబాసాలోని ఎంపి-ఎమ్మెల్యే కోర్టుకు తిరిగి పంపించారు.



## సంపాదకీయం

# కరోనా కలకలం...

కరోనా కొత్త వేరియంట్ నిజంగానే అంత భయానకమా..? మళ్లీ క్వారెంటైన్ కష్టాలు తప్పవా..? పరిస్థితి లాక్‌డౌన్‌కు దారితీస్తుందా? అనే భయాల కంటే ముందుగా గుర్తొచ్చేది కొవిడ్ బూస్టర్ వ్యాక్సిన్. కానీ.. బూస్టర్ వెయ్యించుకోవాలా వద్దా అనేది కూడా ఇప్పుడు ప్రపంచ సమస్యగా మారింది. ఔను.. కోవిడ్ వ్యాక్సినేషన్‌తో గుండెపోటు వచ్చే ఛాన్సుందట.ఐదేళ్ల కిందట ప్రపంచాన్ని కుదిపేసిన పీడకల కొవిడ్-19.. నేను బతికే ఉన్నా అంటూ అడపాదడపా హెచ్చరిస్తూనే ఉంది. వారం రోజులుగా ఆసియన్ కంట్రీస్‌లో టెర్రర్ పుట్టిస్తోంది. మనదాకా రాలేదుగా అనుకుంటుండగానే భారత్‌లో పాజిటివ్ కేసుల సంఖ్య అమాంతం పెరుగుతూ.. కొవిడ్ భయాన్ని మళ్లీ పరిచయం చేస్తోంది.రెండు తెలుగు రాష్ట్రాల్లోమళ్లీ కరోనా కేసులు కలకలం రేపుతున్నా యి. మొన్నటికిమొన్న ఏపీలోని విశాఖపట్నంలో కరోనా కేసు బయటపడింది. తాజాగా తెలంగాణలో హైదరాబాద్‌లోని కూకట్‌పల్లికి చెందిన ఓ వైద్యుడికి కొవిడ్ పాజిటివ్ వచ్చిందనే విషయం కలకలం రేపింది. ఈ నేపథ్యంలో కొవిడ్ అంశం మరోసారి చర్చనీయాంశమైంది. ఈ దశాబ్దం ఆరంభంలో వచ్చిన కొవిడ్ మహమ్మారి యావత్ దేశాన్ని గడగడలాడించింది.భారతప్రభుత్వం రెండుసార్లు దేశమంతా లాక్‌డౌన్ ప్రకటించాల్సి వచ్చింది. జనజీవనం అస్తవ్యస్తమైంది. చైనాలోకి వూహాన్ నగరంలో పుట్టిన ఈ వైరస్ ప్రపంచ దేశాలన్నింటినీ చుట్టివచ్చింది. లక్షల్లో కరోనా కేసులు నమోదు కావడం, వేలాల్లో మరణాలు సంభవించడం చరిత్రలో ఓ భయానక అనుభవం. ఇక మహమ్మారి వెళ్లిపోయిందనుకున్న నాలుగేళ్ల తర్వాత మళ్లీ కొవిడ్ కేసులు నమోదు కావడం చర్చనీయాంశమైందికొన్నిరోజుల నుంచి హాంకాంగ్, సింగపూర్ దేశాల్లోని పలు నగరాల్లో కొవిడ్ కేసులు నమోదవుతున్నాయి. వారంతా రోగనిరోధకశక్తి తక్కువగా ఉన్నవారు, నాడు కరోనా టీకా తీసుకోనివారు, వయోవృద్ధులేనని తెలిసింది. గతంలో వెలుగు చూసిన వేరియంట్లు కాకుం డా, మళ్లీ కొత్త వేరియంట్లు ప్రబలుతండవచ్చనే అభిప్రాయం వైద్యనిపుణుల నుంచి వ్యక్తమవుతున్నది.గత వారం సింగపూర్‌లో ఏకంగా 14,200 కరోనా కేసులు నమోదు అయ్యాయ ని, వీటి సంఖ్య ఇంకా పెరుగుతూ వస్తుందని అంతర్జాతీయ మీడియా సంస్థలు కథనాలను ప్రచురిస్తున్నాయి. అక్కడ రోజుకు సగటున 133 కేసులు నమోదవుతున్నాయనేది వార్తల సారాంశం. అలాగే హాంకాం గ్‌లోనూ కరోనా కేసులు కలకలం రేపుతున్నాయి. గత వారంలో 1,402 కేసులు నమోదయ్యాయని, అంతకు ముందు వారంతో పోలిస్తే.. ఆ సంఖ్య 13.66 శాతం పెరిగిందని సమాచారం.81 మంది ఆరోగ్య పరిస్థితి తీవ్రంగా ఉందని తెలిసింది. మరణాలు కూడా పదుల సంఖ్యలో సంభవించాయని తెలియవచ్చింది. కొవిడ్ బాధితులకు వచ్చిన రుగ్మతలను బట్టి నేడు విస్తరిస్తున్న కరోనా జేఎన్-1 వేరియంట్‌కు చెందిందని వినవస్తున్నది. మే మూడ వ వారంలో భారత్‌లోని ముంబై, చెన్నై, అహ్మదాబాద్ వంటి నగరాల్లో కరోనా కేసులు నమోదు కావడం ఆందోళన రేపుతున్నది.ముంబైలో 95 కేసులు, అహ్మదాబాద్‌లో ఏడు కేసులు నమోదయ్యాయని గణాంకాలు చెప్తున్నాయి. రాష్ట్రాల పరంగా చూస్తే తమిళనా డు లో 34 కేసులు, కేరళలో 69 కేసులు, మహారాష్ట్రలో 44, కర్ణాటకలో 16 కేసులు, గుజరాత్‌లో 8, ఢిల్లీలో 3 కేసులు బయటపడ్డాయి. మొత్తంగా దేశవ్యాప్తంగా 257 కొత్త కొవిడ్- కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యనిపుణులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు.భారత్‌లో కొవిడ్ ప్రభావం చాలా తక్కువగా ఉందని, ప్రజలెవరూ భయపడాల్సిన పని లేదని విజ్ఞప్తి చేస్తున్నా రు. కాకపోతే శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో బాధపడే వృద్ధులు కాస్త అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. వారు తరుచూ చేతులను శుభ్రం చేసుకోవాలని, బయటకు వెళ్లినప్పుడు మాస్కులు ధరించడం ఉత్తమమని చెప్తున్నారు. ఈ ఏడాది జనవరిలో మహారాష్ట్ర కోవిడ్ సంబంధిత సమస్యలతో ఇద్దరు మరణించారు. వీళ్లకు మిగతా అనారోగ్య సమస్యలు కూడా ఉండడంతో అప్పట్లో తేలిగ్గా తీసుకున్నాయి ప్రభుత్వాలు. ఇప్పుడు కూడా మిగతా ఆసియా దేశాలతో పోలిస్తే భారత్‌లో ఆందోళన పడాల్సిన పనే లేదు. ఎందుకంటే.. ఒక్క హాంకాంగ్‌లోనే 30మందికి పైగా చనిపోయారు. థాయ్‌లాండ్‌లో ఏప్రిల్ నుంచే కొవిడ్ టెర్రర్ ఉంది. ఒక్క బ్యాంకాక్‌లోనే ఆరువేల కేసులు నమోదయ్యాయి. మన దేశపు జనాభాతో పోలిస్తే ప్రస్తుతమున్న కేసుల సంఖ్య చాలా తక్కువ. అంతమాత్రాన కరోనా ఉనికి లేదని ఊపిరి పీల్చుకోడానికి లేదు. ఎందుకంటే.. టెస్టుల సంఖ్యను బట్టే కేసుల సంఖ్య ఆధారపడి ఉంటుంది. కొవిడ్ సంకేతాలు కనిపించగానే టెస్టుల కోసం క్యూ కట్టే పరిస్థితి ఇంకా మన దేశంలో లేదు.ఇప్పుడు సర్క్యులేషన్‌లో ఉన్న వైరస్.. ఒమిక్రాన్ ఫ్యామిలీలోని జేఎన్1 అనే వేరియంట్ నుంచి వచ్చిన సబ్‌వేరియంట్. ఒరిజినల్ వైరస్‌తో పోలిస్తే, దీని తీవ్రత చాలాచాలా తక్కువ. థర్డ్ వేవ్‌లో వచ్చిన ఒమిక్రాన్ వేరియంటే అప్పట్లో పెద్దగా ప్రభావం చూపలేదు. తాజా వేరియంట్‌తో పెద్దగా భయపడాల్సిన అవసరం లేనట్టే..! 100 మందికి వైరస్ సోకితే ఐదుగురు కూడా ఆస్పత్రిలో చేరే అవసరం రాదు. కానీ.. కొవిడ్ ఉనికి తీవ్రతను బట్టి దేశాలన్నీ వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచుకోవాలన్నదీ ప్రపంచ ఆరోగ్య సంస్థ గైడ్‌లైన్. అందుబాటులో ఉన్నంత మాత్రాన బూస్టర్ వ్యాక్సిన్ వేసుకోవచ్చా..? అనేది కొత్తగా పుట్టిన భయం.ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ ఈఅం.. కొవిడ్ వ్యాక్సిన్ రెగ్యులేషన్స్‌ని మార్చేసింది. 65 ఏళ్లు పైబడినవాళ్లు మాత్రమే బూస్టర్ షాట్స్ తీసుకోడానికి అర్హులని తేల్చింది. ఇంతకంటే భయపెట్టే విషయం ఏంటంటే.. వ్యాక్సినేషన్ తర్వాత గుండెసంబంధిత వ్యాధులు రావొచ్చని హెచ్చరిస్తోంది ఈఅం. ఈ మేరకు లేబుల్ మీద వార్నింగ్ ఇవ్వాలని వ్యాక్సిన్ తయారీ కంపెనీలను ఆదేశించింది కూడా. సో.. బూస్టర్ వ్యాక్సిన్ వేసుకుందాం.. కొవిడ్ బారిన పడకుండా తప్పించుకుందాం అని ఆశపడితే గుండెపోటుకు దొరికిపోయే ఛాన్సు ఉంది. తస్మాత్ జాగ్రత్త..!

# కరోనా పట్ల భయం వద్దు.. అప్రమత్తంగా ఉందాం

**ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుంది.వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకుందాం -మంత్రి సుభాష్**



రామచంద్రపురం, మే24( శ్రీచక్ర) కరోనా పట్ల ఆందోళన వద్దు.. కానీ అప్రమత్తంగా ఉండాలి, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశు భ్రత, జాగ్రత్తలు తీసుకొని కరోనా వైరస్ నిర్మూలనకు కృషి చేద్దాం అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. కె. గంగవరం మండలం సత్యవాడ గ్రామంకు చెందిన సలాది వెంకట్రావు (64) అనే వ్యక్తికి కరోనా పాజిటివ్ రావడంతో ప్రజలు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో మంత్రి సుభాష్ స్పందించారు. ముఖ్య పనుల విషయమై అమరావతిలో ఉన్న మంత్రి సుభాష్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజలకు పలు సూచనలు చేశారు. సత్యవాడకు చెందిన సలాది వెంకట్రావుకు రాపిడ్ టెస్టులోను, ఆర్ టి పి సి ఆర్ టెస్ట్ లోనూ కరోనా పాజిటివ్ వచ్చిన నేపథ్యంలో, ఆయనతోపాటు, వారి కుటుంబ సభ్యులకు కూడా కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో ఆర్ టి పి సి ఆర్ టెస్ట్ లు చేసేందుకు తరలించామన్నారు. కరోనా వైరస్ పై ప్రజల్లో అవగాహన కోసం ఇప్పటికే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో, కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ తోను మాట్లాడి వైద్య సిబ్బందిని అప్రమత్తం చేశామని, ప్రజలు స్వచ్ఛందంగా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు, జన రద్దీ ఉన్న ప్రాంతాల్లో మాస్కులు ధరించాలి అని కోరారు. కరోనా పాజిటివ్ వచ్చిన వెంకట్రావుకు కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలోని ప్రత్యేక వార్డులో ఉంచి వైద్యం అందిస్తున్నట్టు తెలిపారు. కరోనా వైరస్ తేలికపాటి లక్షణాలు మాత్రమే ఉన్నాయని, ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉందని కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు తెలిపారు అన్నారు. ప్రజలు భయాందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని, ధైర్యంగా ఉండాలని సూచించారు. ఎవరికైనా కరోనా వైరస్ లక్షణాలు జలుబు, దగ్గు, జ్వరం కనిపిస్తే ఆసుపత్రికి వెళ్ళి, పరీక్షలు చేయించుకుని తగిన వైద్య సేవలు పొందాలని కోరారు. దీనికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు ప్రభుత్వం చేస్తుందన్నారు.

## కల్లూరు అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాలి

**పాణ్యం శాసనసభ్యురాలు గౌరు చరిత రెడ్డి**

**కల్లూరు 16 వార్డుల అభివృద్ధిపై సమీక్ష**





కల్లూరు, మే 24 (శ్రీచక్ర): కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలోని పాణ్యం నియోజకవర్గ కల్లూరు 16 వార్డుల అభివృద్ధికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పాణ్యం శాసనసభ్యురాలు గౌరు చరితరెడ్డి ఆదేశించారు. శనివారం ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో కమిషనర్ యస్.రవీంద్ర బాబుతో కలిసి నగరపాలక అధికారులు, సచివాలయ సిబ్బందితో కల్లూరు వార్డుల అభివృద్ధిపై సమీక్షించారు. ముందుగా వార్డుల వారీగా అభివృద్ధి పనుల పురోగతిపై ఆరా తీశారు. అనంతరం వార్డుల్లో పేర్కొన్న స్థానిక సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్లూరు అర్బన్ అభివృద్ధికి తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, వాటికి మంచి ఫలితాలు వచ్చేలా అందుకనుగుణంగా అధికారులు పనిచేయాలని కోరారు. తాగునీటిని సమస్య పరిష్కారానికి, మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం రూ.187 కోట్లు నిధులను మంజూరు చేసిందని, జగన్నాథ గట్టుపై 50 ఎంఎల్‌డి నీటి శుద్ధి కేంద్రానికి రూ.115 కోట్లు, పుచ్చలపల్లి సుందరయ్య పార్కులో 12 ఎంఎల్‌డి వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్మాణానికి రూ.22 కోట్లు, కల్లూరు అర్బన్ వార్డుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.50 కోట్లను ముఖ్యమంత్రి కేటాయించారని, ఈ పనులన్నీ చకచకా జరిగేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని తెలిపారు. ఒక్కొక్క వార్డులో ప్రాధాన్యత క్రమంలో రూ.50 లక్షలతో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారు. తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం లభించేంత వరకు ఎద్దడి తలెత్తకుండా అప్పటిలోపు తాత్కాలిక సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. కమిషనర్ మాట్లాడుతూ నగరంలో సమస్యలను ఒక్కటొక్కటిగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, వార్డుల్లో పేర్కొన్న సమస్యలను సైతం త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో నగరపాలక సాధారణ నిధులను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు ప్రణాళికలను ఎప్పటికప్పుడు రూపొందిస్తున్నామని, రహదారులు, మురుగు కాలువలు, వీధి దీపాల ఏర్పాటును త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు. చిన్నపాటి సమస్యలను తమ అధికారుల దృష్టికి వచ్చినా వెంటనే పరిష్కరిస్తున్నామని, తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి సైతం చర్యలు తీసుకుంటామని చెప్పారు. సమావేశం అనంతరం 20వ వార్డు బద్రినాథ్ నగర్ నందు రూ. 50 లక్షలతో సిసి డ్రైన్ నిర్మాణానికి ఎమ్మెల్యే, కమిషనర్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఆర్‌ఓలు జునైద్, ఇశ్రాయేల్, ఎంఈ శేషసాయి, పారిశుధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## యోగా మాస్టర్ ట్రైనర్స్ ఓరియంటేషన్ శిక్షణను ప్రారంభించిన జాయింట్ కలెక్టర్







కర్నూలు స్పోర్ట్స్, మే 24 (శ్రీచక్ర) : మండల స్థాయిలో యోగా ట్రైనర్స్ కి శిక్షణ ఇచ్చేందుకు 256 మంది మాస్టర్ ట్రైనర్స్ కి ఓరియంటేషన్ ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య తెలిపారు. శనివారం స్థానిక ఇండోర్ స్టేడియంలో యోగాంధ్ర -2025, యోగ సాధన, అవగాహన మాసోత్సవం సందర్భంగా మాస్టర్ ట్రైనర్స్ కి ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ విశాఖపట్నంలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజు రెండు కోట్ల మంది యోగ నేర్చుకొని కార్యక్రమంలో పాల్గొనే విధంగా చైతన్యవంతులు చేయడం కొరకు యోగ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని మండల స్థాయి లోని ట్రైనర్స్ కు శిక్షణ ఇచ్చేందుకు గాను ఇండోర్ స్టేడియం, అవుట్ డోర్ స్టేడియం నందు 256 మంది మాస్టర్ ట్రైనర్స్ కు రెండు రోజుల పాటు శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం శనివారం ఉదయం మురళీ దేశాయ్ నేషనల్ యూనిస్టిట్యూట్ ఆఫ్ యోగ వారు ప్రత్యక్ష ప్రసారం ద్వారా మాస్టర్ ట్రైనర్స్ కు శిక్షణను ఇచ్చారు. అనంతరం నైపుణ్యము కలిగిన యోగా గురువుల ద్వార మాస్టర్ ట్రైనర్స్ కు శనివారము మరియు ఆదివారం రెండు రోజులు 5 సెషన్ ల ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. నగరంలోని అవుట్ డోర్ స్టేడియం నందు మాస్టర్ ట్రైనర్స్ కు ఇండోర్ స్టేడియం నందు మహిళా మాస్టర్ ట్రైనర్స్ కు శిక్షణ నిర్వహిస్తున్నామన్నారు. ఈ మాస్టర్ ట్రైనర్స్ రెండు రోజుల్లో పూర్తిగా యోగా నేర్చుకుని మండల స్థాయిలో గుర్తింపు పొందిన ట్రైనర్స్ కు ఈ నెల 27 నుండి 31 వ తేదీ వరకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. మాస్టర్ ట్రైనర్స్ అందరూ యోగాలోని ప్రాణాయణము, యోగా ఆసనాలు చేసేటప్పుడు తీసుకోవలసినటువంటి జాగ్రత్తలు, ప్రెగ్నెన్సీ ఉన్నవారు ఎలాంటి ఆసనాలు వేయవచ్చున్నారు. మాస్టర్ ట్రైనర్స్ పది వేల మందికి శిక్షణ ఇచ్చినట్లయితే ఆ పదివేల మంది పది లక్షల మందికి శిక్షణ ఇస్తారు అని, యోగ క్యాంపియన్ ముందుకు తీసుకొని వెళ్లవలసిన బాధ్యత కూడా మాస్టర్ ట్రైనర్స్ పై ఉందన్నారు. ప్రజలందరూ యోగా నేర్చుకుని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించాలని జాయింట్ కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఈఓ శామ్యూల్ పాల్, సేట్కూర్ సీఈవో డాక్టర్ వేణుగోపాల్, డి ఎస్ డి ఓ భూపతి రావు, డిఏఓ శ్రీనివాసులు, రాష్ట్ర యోగా సంఘం కార్యదర్శి అవినాష్ శెట్టి, యోగాచార్యులు ప్రసాద్, మెడికల్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.



## రామచంద్రపురం పట్టణ టిడిపి అధ్యక్షులుగా ఉండవల్లి శివ



రామచంద్రపురం, మే 24(శ్రీచక్ర) రామచంద్రపురం పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా ఉండవల్లి రామశివ సత్యనారాయణ నియమితులయ్యారు. పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ,ఆయన తండ్రి వాసంశెట్టి సత్యం ఉండవల్లి శివని పట్టణ అధ్యక్షులుగా నియమించిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు , ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఉండవల్లి శివ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ పెద్దలు వాసంశెట్టి సత్యం పార్టీ సీనియర్ నాయకులు నన్ను గుర్తించి రామచంద్రపురం తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులుగా నియమించడం చాలా సంతోషకరమని నాపై ఉంచిన నమ్మకానికి విధేయుడిగా పార్టీ ఆదేశాలు మేరకు పనిచేస్తూ పార్టీని బలోపేతం చేస్తానని ఈ అవకాశాన్ని నాకు కల్పించిన ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక ధన్యవాదములని శివ తెలియజేశారు.



## నెట్ సెంటర్ ఏర్పాటు



రామచంద్రపురం, మే 24(శ్రీచక్ర)పిఆర్టియు రామచంద్రపురం మండల కేంద్రంగా ఎపిఎన్ జిఒ హోమ్, పాత బస్ స్టాండ్ నందు నెట్ సెంటర్ ను ఏర్పాటు చేసి ఉపాధ్యాయుల బదిలీలు నందు విశేష సేవలు అందిస్తున్నట్లు కోనసీమ జిల్లా ప్రెసిడెంట్ నరాల కృష్ణకుమార్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెుంగం అమృతరావు తెలియజేసారు.ఉపాధ్యాయులకు ట్రాన్స్ఫర్స్ కోసం అప్లై చేసే వారికి సలహాలు, సూచనలు అందిస్తున్నట్లు ఈసంధర్భంగా పేర్కొన్నారు.ఎప్పటిలాగే పిఆర్టీయు యూనియన్ తరుపున చేస్తున్న సేవలను మాజీ జిల్లా ప్రెసిడెంట్ టి వి వి ఎస్ ఎన్ తిలక్ బాబు, పలువురు సీనియర్ ఉపాధ్యాయులు కొనియాడారు. రోజువారి ఈ కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ నాళం శ్రీనివాస రావు, జనరల్ సెక్రటరీ కొత్తూర్తి భీమ శంకరం, ఓ.వి.రమణ, కడియాల గోవిందరాజు, డి రామదుర్గారావు. రామదుర్గారావు, బళ్ళ డమరుకనాధం, సిపి ఎస్ కన్వీనర్ పంపన సురేష్ తదితర మండలాల నాయకులు పాల్గొంటున్నారు.

## చిత్తూరు వాసి తిరుపతిలో కిడ్నాప్.

తిరుపతి మే 24చిత్తూరు వాసి సత్యనారాయణ కిడ్నాప్ కు గురయ్యాడు. ఎస్ వి యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ రూములో బంధించి చితకబాదారు. బాధితుడు పూతలపట్టు మండలం, వావిళతోపు పంచాయితీ, ఈడిగపల్లి కి చెందిన సత్యనారాయణ. చిత్తూరు టు డిపోలో డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. డ్రైవర్ కుమారుడు సాగర్ బెంగళూరులోని జెపి నగర్ లో వ్యాపారవేత్త విజయ శేఖర్ వద్ద ఉద్యోగం చేస్తున్నాడు. వ్యాపార లావాదేవీలు సాగర్ మోసం చేసి పారిపోయాడని వెతుకుదాం రా అంటూ రూమ్ కు పిలిచాడు. విజయ శేఖర్ తో పాటు అతడి అన్న రాందాసు, ఓలేటి నాని, మరి కొంతమంది కలిసి గన్ తో బెదిరించి , తలకు గుడ్డ కట్టి చావబాదినట్లు బాధితుడు చెబుతున్నాడు. సత్యనారాయణ వద్ద15 చెక్ లపై సంతకాలు తీసుకున్నారు కిడ్నాపర్లు. బాధితుడు ఇంటి వద్దకు చేరుకుని అతడి ఇంటిలో ఉన్న దస్తావేజులు అపహరించారు. కిడ్నాపర్ల నుండి తప్పించుకుని 100 కు కాల్ చేసి ఇంటి వద్దకు చేరుకున్నాడు. కుటుంబ సభ్యులతో కలిసి ఆసుపత్రికి చేరుకుని చికిత్స తీసుకున్నాడు. కిడ్నాప్ జరిగిన ప్రాంతం ఎస్వీ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో కావడంతో ఫిర్యాదు చేసాడు.

# 'యోగా' సర్వే వేగవంతం చేయాలి

## నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ





కర్నూలు, మే 24(శ్రీచక్ర): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టిన యోగాంధ్రలో ప్రజలను భాగస్వామం చేసేందుకు నిర్వహిస్తున్న సర్వేను వేగవంతం చేయాలని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ అన్నారు. శనివారం ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో అడ్మిన్‌లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ.. జూన్ 21న యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యోగా డేను ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, అందులో భాగంగా నెల రోజులపాటు యోగా మాసోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో పాల్గొనేందుకు ఆసక్తి చూపుతున్న వారి వివరాలను త్వరితగతిన సర్వే చేపట్టి, రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక యాప్‌లో నమోదు చేయాలని, మూడు రోజుల్లోపు సర్వే పూర్తి చేయాలని సూచించారు. అలాగే ఆస్తి పన్ను మదింపు సర్వే సైతం వేగవంతం చేయాలని పేర్కొన్నారు.

# రామకథ సకల జీవులను తరింపచేస్తుంది

## డాక్టర్ మల్లు వేంకట రెడ్డి, తితిదే

## ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు





కర్నూలు, మే 24 (శ్రీచక్ర): శ్రీరాముని దివ్యమైన గుణాలను వినిన, గానంచేసిన సకల జీవులకు సద్గతి ప్రాప్తిస్తుందని, రామకథను ఎన్ని సార్లువిన్నా, ఎన్నిసార్లు చదివినా ఇంకా తెలుసుకోవాలనే కాంక్ష కలుగడానికి శ్రీరాముడిలో ఉన్న ధర్మనిష్టనే కారణమని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకట రెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దే?వస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో గత ఐదురోజులుగా జరుగుతున్న ధార్మిక కార్యక్రమాల మగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చనలు నిర్వహించారు. మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై తెలుగు కల్లం సాహితీ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చిన్నావుల వేంకట రాజారెడ్డి చేసిన సంగీతోపన్యాసాలు భక్తులను పరవసింపచేశాయి. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు తేజేశ్వరరెడ్డి, రామేశ్వరరెడ్డి, పూజారి మహేశ్, వెంకటేశ్వర్లు, ఎల్ నాగన్న, బాబు, శ్రీనివాసులు, నాగార్జునతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పోలవరం లో అక్రమ ఇసుక రవాణా

పోలవరం,తూర్పుగోదావరి జిల్లా హుక్కుంపేట గ్రామ పరిసర ప్రాంతాల నుంచి ఏలూరు జిల్లా పోలవరం ఇటుక బట్టిలకు మట్టిని పది చక్రాల లారీల ద్వారా అక్రమంగా తరలిస్తున్న విషయం వెలుగులోకి వచ్చింది. పర్మిషన్ లేని ఈ రవాణాపై సమాచారం అందిన పోలవరం విఆర్ఓలు, తక్షణమే స్పందించి మార్గమధ్యంలో లారీలను ఆపి తనిఖీలు నిర్వహించారు.తనిఖీల్లో లారీలకు సంబంధించి ఎటువంటి పర్మిషన్ లెటర్‌లు లేదా చట్టపరమైన కాగితాలు లేవని గుర్తించడంతో, విఆర్ఓలు పోలవరం పోలీసుల సహకారంతో లారీలను పోలీస్ స్టేషన్‌కు తరలించేందుకు చర్యలు ప్రారంభించారు. అయితే ఈ సమయం లో లారీలకు సంబంధించిన ఓ వ్యక్తి పోలీసులపై దురుసుగా ప్రవర్తించడంతో కాసేపు ఘర్షణ చోటుచేసుకుంది.తరువాత పరిస్థితిని నియంత్రించిన పోలీసులు, సంబంధిత లారీలను పోలవరం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై పూర్తి విచారణ చేపట్టి, చట్టవిరుద్ధంగా మట్టి రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ప్రతి నియోజకవర్గంలో స్టేడియం ఏర్పాటు చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

## కర్నూలు నగరంలో క్రికెట్ స్టేడియం అభివృద్ధికి చర్యలు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి వర్యులు టీ.జీ. భరత్









కర్నూలు, మే 24 (శ్రీచక్ర): ప్రతి నియోజకవర్గంలో స్టేడియం ఏర్పాటు చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, ఇందులో భాగంగా కర్నూలు నగరంలో క్రికెట్ స్టేడియం అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి వర్యులు టీజీ భరత్ పేర్కొన్నారు..శనివారం కర్నూలు మండలం మునగాలపాడు గ్రామం బాల సాయిబాబా స్కూల్ పక్కన ఉన్న ఏసీఏ క్రికెట్ గ్రౌండ్ ను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి వర్యులు టీజీ భరత్, విజయవాడ ఎంపీ మరియు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు కేశినేని శివనాథ్, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రౌండ్ విస్తీర్ణం ఎంత ఉంది,లెవెలింగ్ పనులు, ఫెన్సింగ్ పనుల పురోగతి గురించి మంత్రి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు..మంచి ఆర్కిటెక్ట్ తో, అవసరమైన సౌకర్యాలతో, మంచి డిజైన్ లతో స్టేడియంను అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి ఏ సి ఏ ప్రతినిధులకు సూచించారు. విజయవాడ ఎంపీ, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు కేశినేని శివనాథ్ మాట్లాడుతూ గ్రౌండ్ ప్రణాళిక ను జూన్ 7 వ తేది నాటికి రూపొందించాలన్నారు. అనంతరం అభివృద్ధి పనులు ప్రారంభించి, త్వరితగతిన గ్రౌండ్ నిర్మాణం పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ గ్రౌండ్ ను రోవర్ తో సర్వే చేయించి నివేదికను రేపటి లోపు ఇవ్వాలని కలెక్టర్ కర్నూలు మండలం తహశీల్దారు ను ఆదేశించారు. అనంతరం మంత్రి, కలెక్టర్ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను పరిశీలించారు.. ట్యాంక్ ఎదురుగా ఉన్న భూమిని ఆక్రమణకు గురి కాకుండా చూసుకోవాలని మంత్రి మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు..ఆ భూమిని ఎకో పార్క్ లా అభివృద్ధి చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు..ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఆంధ్రప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ కోశాధికారి దండుమూడి శ్రీనివాస్, కర్నూల్ మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, కర్నూల్ ఆర్డీవో సందీప్, కర్నూలు మండల తహసిల్దార్ రమేష్ బాబు, కర్నూలు జిల్లా క్రికెట్ అసోసియేషన్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు..

# రైల్వే ప్రాజెక్ట్ ల నిర్మాణాలకు సంబంధించిన భూ సేకరణను త్వరితగతిన పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





కర్నూలు, మే 24 (శ్రీచక్ర): జిల్లాలో చేపడుతున్న రైల్వే ప్రాజెక్ట్ ల నిర్మాణాలకు సంబంధించిన భూ సేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో రైల్వే అండర్ బ్రిడ్జి/ రైల్వే ఓవర్ బ్రిడ్జి, తదితర రైల్వే ప్రాజెక్ట్ నిర్మాణ పనుల పురోగతి పై కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా కలెక్టర్ మూడు రెవెన్యూ డివిజన్లలో జరుగుతున్న రైల్వే ప్రాజెక్టులకు సంబంధించిన భూ సేకరణ పురోగతి గురించి సబ్ కలెక్టర్, ఆర్డీవోలను అడిగి తెలుసుకున్నారు..ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి రైల్వే బ్రిడ్జి నిర్మాణాలకు సంబంధించిన భూ సేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఆర్డీవోలు, కలెక్టర్ కార్యాలయం అధికారులు, రైల్వే అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.. ల్యాండ్ అక్విజిషన్, నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు , లెటర్ ఆఫ్ యాక్సెప్టెన్స్ ల అంశంపై వెంటనే చర్యలు తీసుకొని పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మాట్లాడుతూ... ఆదోని డివిజన్లో మూడు రోడ్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి సంబంధించి భూసేకరణ పురోగతిలో ఉందని కలెక్టర్ వివరించారు. కర్నూలు ఆర్డిఓ సందీప్ కుమార్ మాట్లాడుతూ... కర్నూలు డివిజన్లో 12 గ్రామాలలో రైల్వే లైన్ డబల్ ట్రాక్, రోడ్డు అండర్ బ్రిడ్జి ల నిర్మాణాల భూసేకరణ పురోగతి గురించి వివరించారు. పత్తికొండ ఆర్ డి ఓ భరత్ నాయక్ మాట్లాడుతూ..పత్తికొండ డివిజన్లో జరుగుతున్న రెండు ప్రాజెక్టులకు సంబంధించి డబల్ ట్రాక్ కొరకు జరుగుతున్న పనికి ల్యాండ్ ఆక్విజిషన్ పూర్తి అయిందని, మరో ప్రాజక్టు కు సంబంధించి అవార్డు స్టేజ్ వరకు వచ్చిందని వివరించారు. సమావేశంలో డి ఆర్ ఓ వెంకటనారాయణమ్మ , ఆర్ అండ్ బి ఎస్సీ మహేశ్వర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ బాబు, ఆదోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, రైల్వే అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ దుర్గారావు, ఆదోని మున్సిపల్ కమిషనర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు..

# రానున్న రోజుల్లో ఐకాన్ సిటీ గా కర్నూలు నగరం :మాజీ ఎంపీ టీజీ వెంకటేష్





కర్నూలు, మే 24(శ్రీచక్ర): నగరంలోని ఎస్టీ బీసీ కళాశాల మైదానంలో క్రెడాయి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రాపర్టీ అండ్ బిల్డ్ టెక్ షో లో రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిల్డర్ లతోపాటు రియల్ ఎస్టేట్ అనుబంధ రంగాలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ఆయన పరిశీలించారు. శనివారం నగరంలోని ఎస్టిబీసి కళాశాలలో ఏర్పాటుచేసిన ప్రాపర్టీ అండ్ బిల్డ్ టెక్ షోలో ఏర్పాటు చేసిన స్టాల్స్ వివరాలను బిల్డర్లు రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ కు వివరించారు. ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ క్రెడాయి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా స్టాల్స్ యజమానులు తమ స్టాల్స్ వద్దకు ఆయనను సాధారణంగా ఆహ్వానించి శాలువాలు కప్పి సన్మానించారు. అలాగే వివిధ బ్యాంకులకు చెందిన అధికారులు సిబ్బంది రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ను సన్మానించారు. ఈ సందర్భంగా స్టాల్స్ లో ఏర్పాటు చేసిన నమూనా భవనాలను రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ పరిశీలించారు .అనంతరం ఆయన మాట్లాడుతూ కర్నూల్ నగరం రాష్ట్ర మంత్రి టీజీ భరత్ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో ఐకాన్ సిటీగా రూపుదిద్దుకుంటుందని తెలిపారు. రాష్ట్ర మంత్రి టీజీ భరత్ పరిశ్రమల ఏర్పాటుతోపాటు వివిధ రంగాలకు సంబంధించి మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నారని వివరించారు. అలాగే కర్నూలు నగరంలో కార్పొరేట్ నగరాల స్థాయిలో క్రెడాయి ఆధ్వర్యంలో ప్రాపర్టీ అండ్ బిల్డ్ టెక్ షో పేరుతో మెగా ఈవెంట్ ఏర్పాటు చేయడం అభినందనీయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిల్డర్ లతోపాటు రియల్ ఎస్టేట్ అనుబంధ రంగాల స్టాల్స్ ,రుణాలు ఇచ్చేందుకు వీలుగా వివిధ బ్యాంకు అధికారులు, సిబ్బంది ఒకే చోట ఉండటం అభినందనీయమని తెలిపారు. కర్నూల్ నగరం రియల్ ఎస్టేట్ రంగంలో శరవేగంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. కర్నూల్ నగరంలో బిల్డర్లు ఆధునిక హంగులతో కాంప్లెక్స్ నిర్మించడం ద్వారా కర్నూల్ నగరాన్ని ఆధునిక నగరంగా తీర్చిదిద్దుతున్నారని చెప్పారు. అలాగే ప్రజలకు నమూనా భవన నమూనాలను చూపించి వారి అభిరుచులకు అనుగుణంగా భవనాలను అన్ని అనుమతులతో, న్యాయబద్ధంగా ప్రాపర్టీని కస్టమర్లకు ఇవ్వడం జరుగుతుందని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ తెలిపారు.

# గో హత్యల నిషేధ చట్టాన్ని అమలు చేయాలి కలెక్టర్, పోలీస్ అధికారులకు వినతి





కర్నూలు, మే 24(శ్రీచక్ర): రాబోయే రోజుల్లో బక్రీద్ సందర్భంగా కర్నూల్ నగరంలోని జరగబోయే గో అక్రమ రవాణా/హత్యలపై ఉన్న నిషేధ చట్టాన్ని అమలు జరపాలని శనివారం జిల్లా కలెక్టర్ పి. రంజిత్ భాష, జిల్లా పోలీసు అధికారి ఎస్పీ కార్యాలయానికి, జిల్లా సబ్ డివిజన్ పోలీస్ అధికారి డీఎస్పీ కార్యాలయానికి, జిల్లా రవాణా శాఖ అధికారికి శాంత కుమారి, జిల్లా పశు వైద్య అధికారి వసంత కుమార్, జిల్లా ఆహార మరియు భద్రత అధికారి రాజగోపాల్, 1 టౌన్ సిఐ, 2 టౌన్ సిఐ, 3 టౌన్ సిఐ, 4 టౌన్ సిఐ, తాలూకా సిఐ, రూరల్ సిఐ, నగరంలో ఉన్న ఉన్నతాధికారులను కలిసి టిసి మద్దిలేటి విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు, ఈపూరి నాగరాజు జిల్లా కార్యదర్శి, బెస్త పరశురాముడు జిల్లా గోరక్ష ప్రముఖ్, గోవిందరాజులు జిల్లా ఉపాధ్యక్షులు, గూడూరు గిరిబాబు జిల్లా సహకారదర్శి, నీలి నరసింహ విభాగ్ విశేష సంపర్క ప్రముఖ, తిమ్మారెడ్డి, సాయినాథ్, కరణం సుధాకర్, రాజేంద్రప్రసాద్, చైతన్య విశ్వ హిందూ పరిషత్ బృందం గోవధ చట్టాలను కఠినంగా అమలు పరచాలని ఉన్నతాధికారులకు మెమొరాండం అందజేస్తూ కోరడమైనది.






# ప్రాజెక్టు పనులను నిర్దేశించుకున్న లక్ష్యానికి అనుగుణంగా పూర్తి చేయాలి

పోలవరం ఎడమ కాలువ, హంద్రీనీవా, వెలిగొండ ప్రాజెక్టుల పనులపై మంత్రి నిమ్మల వీడియో కాన్ఫరెన్స్‌నిర్వహించారు. ప్రాజెక్టు పనులను నిర్దేశించుకున్న లక్ష్యానికి అనుగుణంగా పూర్తి చేసేందుకు అదనపు మిషనరీ, సిబ్బందిని ఏర్పాటు చేసుకొని వేగవంతం చేయాలని రాష్ట్ర జలవనుర్ల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ఆదేశించారు. విజయవాడ క్యాంపు కార్యాలయంలో పోలవరం ఎడమ కాలువ, హంద్రీనీవా, వెలిగొండ ప్రాజెక్ట్ పనుల పురోగతి పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ సలహాదారు ఎం. వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తి, ఆయా ప్రాజెక్ట్ ల సీఈ, ఎస్ఈ, ఈఈ లు, ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రాజెక్టు పనుల్లో నాణ్యత విషయంలో రాజీ పడొద్దని, లక్ష్యానికి అనుగుణంగా పనులు పూర్తిచేసేలా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశాలు ఇచ్చారు. ఇటీవల కురుస్తున్న అకాల వర్షంతో వేగంగా జరుగుతున్న పనులకు ఆటంకం కలిగిస్తోందని మంత్రి దృష్టికి అధికారులు తీసుకువచ్చారు. వెలిగొండ ప్రాజెక్ట్ హెడ్ రెగ్యులేటర్, టన్నెల్స్, ఫీడర్ కెనాల్,

# వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం



కోట మే 24 (శ్రీచక్ర) : కోట మండలం గూడలి గ్రామంలోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి ప్రాంగణంలో వాకాడు మండలం బాలిరెడ్డి పాలెం శ్రీ పట్టాభిరామాలయం కేంద్రంగా నడపబడుతున్న శ్రీ సీతారామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో రామిరెడ్డి వేంకటరామిరెడ్డి,హైమావతమ్మ, మధు కిరణ్ రెడ్డి కుటుంబ సభ్యుల ఆర్థిక సౌజన్యంతో హనుమజ్జయంతి పర్వదిన వేడుకలలోభాగంగాశ్రీసీతారామకళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.తిరుపతి జిల్లా అర్చక సలహా మండలి సభ్యులు దీవి అనంతబాబుశ్రీవైఖానసఆగమోక్తంగాకళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, వేమారెడ్డి షనీల్ రెడ్డి,కోన సాయిబాబు, అరసి నరేష్ శర్మ,ఆములూరు నాగార్జున,పల్లోలు బుల్లెయ్య,పల్లోలు రాజనాల తదితరులు పాల్గొన్నారు.

# యమదిన్నెపాలెంలో వైద్య శిబిరం



కోటమే24 (శ్రీచక్ర) : గత వారం రోజులుగా యమ్మదిన్నెపాలెం గ్రామంలో ఉన్న ప్రతి కుటుంబంలో ఒకరికి లేదా ఇద్దరికీ కిళ్ల నొప్పులు,బాడీ పెయిన్స్ ఉన్నాయని తెలియడంతో కోట మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు అధ్యక్షతన శనివారండాక్టర్ జే.దినేష్వల్లిపేడు పీహెచ్ సి,డాక్టర్.శివ శంకర్,పంచాయతీ సెక్రెటరీ ఎస్.కె. అల్లాబక్షు,కే.నాగమణి,ఏ ఎన్ ఎమ్ వై.భువనేశ్వర్,హెచ్ వి, ఆశ ఆధ్వర్యంలో యమ్మదిన్నెపాలెం గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటుచేస ,ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఒక్కరికి బిపి,బ్లడ్ టెస్ట్,షుగర్ టెస్టులు చేయడం జరిగింది.అయితే ఎవరికి కూడా ఎలాంటి ప్రమాదం లేదని తెలియపరిచారు.మారుమూల ప్రాంతంలో ఉన్న ఆరోగ్య సమస్యలను తెలుసుకొని వైద్య శిబిరం ఏర్పాటు చేసినందుకు మురళి కి డాక్టర్లకు ఏ ఎన్ ఎమ్ లకు గ్రామస్తులు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.

# ఆధార్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలి.., ఎంపిడిఓ దిలీప్ కుమార్ నాయక్ వెల్లడి..,

కోట మే 24 (శ్రీ చక్ర) : కోట మండలం నందు గల కొత్తపట్నం సచివాలయం నందు ఈనెల 26 27 తేదీలలో అనగా సోమ మరియు మంగళవారం నందు ఎస్టి స్పెషల్ ఆధార్ క్యాంపు నిర్వహించబడుతుంది మరియు సిద్దవరం సచివాలయం నందు 28,29 తేదీలలో అనగా బుధ గురువారాలలో ఎస్టి స్పెషల్ ఆధార్ క్యాంప్ నిర్వహించబడుతుంది కావున కొత్తపట్నం నందు గుర్తించబడిన151 మంది, సిద్దవరం నందు గుర్తించబడిన 88 మంది సదరు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరడమైనది తదుపరి పై రెండు కేంద్రాలలో క్యాంపు పూర్తయిన పిదప మరల అన్ని సచివాలయాల్లో కూడా క్యాంపు నిర్వహించబడుతుందని ఎమ్ పీ డి ఓ దిలీప్ కుమార్ నాయక్ తెలియజేశారు.

# ఎమ్మెల్సీ మేరీగ మురళీధర్ ను కలిసిన వైసీపీ నాయకులు



కోట మే 24 (శ్రీ చక్ర) : ఎమ్మెల్సీ మేరీగ మురళీధర్ జన్మదిన సందర్భంగా గూడూరులోని ఆయన నివాసంలో కోట మండలం జరుగుమల్లి గ్రామానికి చెందిన సీనియర్ వైసీపీ నాయకులు ఉలసల. కస్తూరయ్య,కోట మండల వైసీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ పామల.సురేంద్ర,జరుగుమల్లి బుజ్జయ్యలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు కప్పి పూలమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కోట మండలంలోని స్థానిక రాజకీయాలు ఎలా ఉన్నాయి అనే కోణంలో పలు విషయాలుపై క్షుణ్ణంగా ఆరా తీశారు.

# జూన్ 21వ తేదీన నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవానికి జిల్లా నుండి పెద్ద ఎత్తున రిజిస్టర్ కావాలిక్యూ ఆర్ కోడ్ లేదా వెబ్సైట్ లింక్ ద్వారా ప్రతి ఒక్కరూ నమోదు కావాలి

## జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి ...






భీమవరం మే 24 శ్రీచక్ర.జూన్ 21వ తేదీన నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పశ్చిమగోదావరి జిల్లా ప్రజలందరి భాగస్వామ్యం పెద్ద ఎత్తున కావాలని జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా పాల్గొనేందుకు ప్రతి ఒక్కరూ క్యూ ఆర్ కోడ్ లేదా వెబ్ ద్వారా ప్రతి ఒక్కరూ నమోదు కావాలని సూచించారు. నమోదు చేసుకున్న వారు ఏ కారణం చేతనైనను యోగా రోజున పాల్గొన లేకపోయినా ఇబ్బంది లేదన్నారు. జూన్ 21వ తేదీన మీ సమీపాన ఉన్న గ్రామ, వార్డు సచివాలయాల వద్ద, తదితర ప్రాంతాలలో ఏర్పాటు చేసిన యోగా కేంద్రాల వద్ద పాల్గొనవచ్చునని స్పష్టం చేశారు. పశ్చిమ గోదావరి జిల్లా ప్రజలు భాగస్వామ్యం పెద్ద ఎత్తున కావాలనే ధ్యేయంతో క్యూ ఆర్ కోడ్ లేదా వెబ్సైట్ ద్వారా ప్రతి ఒక్కరూ నమోదు కావాలని జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇంటర్నేషనల్ యోగలో పాల్గొనేందుకు లింకు ద్వారా నమోదు కావాలని సూచించారు https://yogandhra. http://ap.gov.in/#/home/launchoneనివ ముందుగా పై లింక్ ఓపెన్ చేయాలని, తదుపరి స్క్రీన్ లో కింద ఉన్న లాంచ్ క్లిక్ చేయాలని, తదుపరి స్క్రీన్ లో పైన ఉన్న రిజిస్టర్ క్లిక్ చేయాలన్నారు. తదుపరి స్క్రీన్ లో ఈ క్రింది వివరాలు నమోదు చేయాల్సి ఉంటుందని, చివరగా ఓటీపీతో కన్ఫర్మ్ చేయాలని వివరించారు. నమోదుకు మొబైల్ నెంబరు, ఆధార్ నెంబరు, పుట్టిన తేదీ, చిరునామాలను పొందుపరచాలని సూచించారు.

# జిల్లాలోని ప్రజలు యోగ పై ఆసక్తి కనబరిచేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి.





భీమవరం: మే 24, శ్రీ చక్ర జిల్లా నుండి గ్రామ స్థాయి వరకు ప్రజలకు యోగాను సరైన క్రమ పద్ధతిలో బోధించేలా యోగ శిక్షణపై ప్రత్యేక శ్రద్ధ కనపరచాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు.యోగాంధ్ర సాధన లక్ష్యంగా ప్రారంభించిన యోగా మంత్‌లో భాగంగా 100 మంది మాస్టర్ ట్రైనీలకు యోగా శిక్షణా కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా శనివారం స్థానిక ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ ఆడిటోరియం నందు ప్రారంభమయ్యింది. ఈ సందర్భంగా 100 మందికి జిల్లా వ్యాప్తంగా శిక్షణ యోగా నిపుణులతో శిక్షణను ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ కె.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి అంశాన్ని ప్రాక్టికల్ గా శ్రద్ధగా నేర్చుకోవాలని సూచించారు. మీరు క్రమ పద్ధతిలో నేర్చుకున్నది గ్రామస్థాయిలో శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందని, వారికి సరైన శిక్షణను అందించినప్పుడే లక్ష్యం నెరవేరుతుందన్నారు. గ్రామస్థాయిలో శిక్షణ ఇచ్చేందుకు ఒక్కో సచివాలయం పరిధిలో 7 గురిని ఎంపిక చేసి, వీరికి ఆదివారం శిక్షణా కార్యక్రమాన్ని ఇవ్వడం జరుగుతుందన్నారు. వీరి ద్వారా బ్యాచ్‌కు 50 మంది చొప్పున గ్రామాల్లో విడతల వారీగా యోగా శిక్షణా కార్యక్రమం జరుగుతుందనీ తెలిపారు. యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లేందుకు ప్రచార కార్యక్రమాన్ని ముమ్మరం చేయనున్నారు. దీనిలో భాగంగా మండలాలు, మున్సిపాల్టీల్లో భారీ ఎత్తున ర్యాలీలు ఏర్పాటు చేయాలన్నారు. దీనిలో ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ వర్గాల ప్రతినిధులు భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా టూరిజం అధికారి ఏ.అప్పారావు, డిఇఓ ఇ.నారాయణ, మాస్టర్ ట్రైనర్స్, పీఇటి లు, ఆయుష్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అనధికార మోటార్ కనెక్షన్లు తొలగింపుకు చర్యలు

## ఎంపీడీవో జె.రాంబాబు బందనపూడి గ్రామం నుండి శ్రీకారం గ్రామంలో 40 మోటారు కనెక్షన్లు తొలగింపు.రక్షిత మంచినీరు సమృద్ధిగా అందాలంటే చర్యలు తప్పవు





కాజులూరు, మే 24 ( శ్రీచక్ర)కాజులూరు మండల పరిధిలో త్రాగునీటి అక్రమ మోటారు కనెక్షన్లను తొలగించేందుకు అధికారుల శ్రీకారం చుట్టారు దీంతో శనివారం మండల పరిధిలో బంధనపూడి గ్రామంలో అక్రమ త్రాగునీరు కుళాయి మోటార్ల కనెక్షన్లు తొలగించేందుకు ఎంపీడీవో జె. రాంబాబు సమక్షంలో గ్రామంలో చర్యలకు శ్రీకారం చుట్టారు.గ్రామంలో ఎంపీడీవో తో పాటు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రూపా, గ్రామ సర్పంచ్ దేగల తిరుమల వేణి ,ఎంపీటీసీ లక్ష్మణరావు ,పంచాయతీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్,అధికారులు పంచాయతీ సిబ్బంది కలిసి గ్రామంలో 40 మోటర్ కనెక్షన్లు తొలగించారు.ప్రజకు తాగునీరు అందకుండా అక్రమంగా మోటర్లు ఉపయోగించి తాగునీరు దుర్వినియోగం చేస్తున్న నేపథ్యంలో అనధికార కుళాయిలు తొలగించడం జరిగిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాంబాబు తెలిపారు.మోటార్లు ఉపయోగించడం వలన శివారు ఉన్నవారికి తాగునీరు అందకపోవడంతో వారంతా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అందరికీ రక్షిత మంచినీరు అందాలంటే చర్యలు తప్పవని ఆయన పేర్కొన్నారు.అందరికీ తాగునీరు సంమృద్ధిగా అందాలంటే గ్రామంలో ఎవరూ కూడా మోటార్లు వినియోగించరాదని ఆయన హెచ్చరించారు.ముందుగానే వారందరికీ పంచాయతీ అధికారులు నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు.అయినా వారు పద్దతి మార్చుకోక పోవడంతో పంచాయతీ గ్రామ సర్పంచ్,అధికారులు, పంచాయతీ సిబ్బంది సమక్షంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, దానిలో భాగంగా మోటర్ కనెక్షన్లు తొలగించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు,అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ ద్వారా వచ్చిన ఫిర్యాదులు ఫిర్యాదు దారులు సంతృప్తి చెందేలా పరిష్కరించాలి

## -రాష్ట్ర చీఫ్ గ్రీవెన్స్ అధికారి సి. హెచ్ చిన్నారావు.




భీమవరం మే 24 శ్రీచక్ర ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజలు నుండి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారం ప్రజలలో సంతృప్తికరంగా ఉండాలని రాష్ట్ర చీఫ్ గ్రీవెన్స్ అధికారి సి హెచ్ చిన్నారావు అన్నారుప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి సేకరించిన ఫీడ్ బ్యాక్, ప్రజా సమస్యల పరిష్కార వేదిక పోర్టల్ నందు ప్రజా సమస్యల పరిష్కారం చేసిన మార్పులు తదితర అంశాలపై పశ్చిమగోదావరి జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలు, జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో శనివారం అమరావతి సీఎంఓ కార్యాలయం నుండి రాష్ట్ర చీఫ్ గ్రీవెన్స్ అధికారి సి హెచ్ చిన్నారావు జూమ్ ద్వారా శిక్షణతో పాటు, సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, తో పాటు డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా అడిషనల్ ఎస్పి భీమారావు, జిల్లా గ్రామ వార్డు సచివాలయం అధికారి వై. దోసిరెడ్డి, మరియు వివిధ శాఖల అధికారులు హాజరైనారు.

# ప్రజా ఆరోగ్యంపై బిజేపీ అవగాహన సమావేశం



కాజులూరు, మే 24( శ్రీచక్ర)మండల ప్రజల ఆరోగ్యంపై మండల బిజెపి ఆపార్టీ శ్రేణులతో అవగాహన సమావేశం మంజేరులో నిర్వహించారు. రాష్ట్రంలో రుతుపవనాలు ప్రవేశించకుండానే అల్పపీడన ప్రభావంతో ఇటీవల భారీ వర్షాలు అధికంగా కురవడం ద్వారా సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశాలు ఉండడంతో ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా ఆ వ్యాధులు వ్యాపించకుండా మండలంలోని అధికారులు అప్రమత్తంగా ఉండాలని కాజులూరు మండలం బిజెపి అధ్యక్షుడు పుణ్యమంతుల శివాజీ కోరారు . ఈమేరకు శనివారం కాజులూరు మండలంలోని ప్రజల ఆరోగ్య రీత్యా అధికారులను అప్రమత్తం చేయడంపై, బీజేపీ మండల అధ్యక్షులు శివాజీ ఆపార్టీ శ్రేణులతో సమావేశం ఏర్పాటు చేశారు.మండల అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జగన్నాదగిరి ఎంపీటీసీ సభ్యురాలు కొప్పన లక్ష్మి పాల్గొన్నారు, ఈసందర్భంగా శివాజీ మాట్లాడుతూ, మండల పరిధిలో ప్రతి గ్రామంలో మలేరియా డెంగ్యూ కేసులు నమోదవుతున్నాయని, తన దృష్టికి వచ్చిందని అన్నారు .ప్రతి పంచాయతీలో లార్వా పెరగకుండా, ఎబిట్ స్ప్రే చేయించాలని అధికారులకు సూచనలు చేసారు.బ్లీచింగ్ అన్ని గ్రామాల్లో ప్రతీ వీధి వీధికి డ్రైన్ లలో తరచూ చల్లిస్తూ ఉండాలని కోరారు, ప్రస్తుతం కరోనా రీత్యా ఎవరూ భయపడవద్దని ,ప్రభుత్వం టీవీ చానల్లో ఆరోగ్యరీత్యా చేస్తున్న సూచనలు తప్పనిసరిగా మన మంతా పాటిద్దామని సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు తలాటం అమ్మాజీ ,మండల ఉపాధ్యక్షులు పోలిశెట్టి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శులు నిమ్మన రాజేష్, వాసంశెట్టి రామకృష్ణ, మండల ఎస్సీ మోర్చా ఇంచార్జ్ పినిపేసతీష్ చంద్ర, మండల ఓబీసీ మోర్చా ఇన్చార్జ్ జక్కా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ నియోజకవర్గంలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పన ధ్యేయంగా పనిచేస్తున్నాం ? ఎమ్మెల్యే బొండా ఉమ

విజయవాడ,సెంట్రల్ నియోజకవర్గంలోని 33వ డివిజన్ సత్యనారాయణపురం అంతిమయాత్ర భవన ఆధునీకరణ, కాంపౌండ్ వాల్, సెక్యూరిటీ గది పనులకు ఈరోజు ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గం శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ గతంలో 2014 నుండి 2019 మధ్య తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో తాను నిర్మించిన అంతిమయాత్ర భవన ఆధునీకరణ పనులు చేపట్టి, అంతిమయాత్ర భవనాన్ని కుల మతాలకు అతీతంగా ప్రజలకు ఉపయోగపడేలా నిర్మాణం చేయించినట్లు తెలిపారు.గడచిన ఐదేళ్ల వైసిపి ప్రభుత్వ పాలనలో అంతిమయాత్ర భవనం నిర్వహణం సరిగా లేక భవనం పాడైపోయిందని, భవనం చుట్టూ ఉన్న ప్రాంగణం ముళ్లపొదలతో నిండిపోయి, పిచ్చి మొక్కలతో అశుభ్రంగా ఉండేదని అన్నారు.మరలా 2024 లో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వంతో, అధికారులతో మాట్లాడి అంతిమయాత్ర భవన ఆధునికరణకు 40 లక్షల రూపాయలు మంజూరు చేయించి భవనానికి నూతన రంగులు, చుట్టూరు ప్రహరీ గోడ, సెక్యూరిటీ గది ఏర్పాటుచేసి 24 గంటలు అవసరమైన వారికి అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని,అంతిమయాత్ర భవనం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణంతో పాటుగా, ఆవరణ అంతా టైల్స్ ఏర్పాటు చేయిస్తామని, నాలుగు ఫ్రీజర్లను ప్రభుత్వ పరంగానే అందుబాటులో ఉంచుతామని, అవసరం ఉన్న ప్రజలంతా అంతిమయాత్ర భవనాన్ని కులమతాలకు అతీతంగా ఉపయోగించుకోవచ్చు. అద్దె ఇంట్లో ఉంటున్న వారికి కుల మతాలక అతీతంగా ఆఖరి మజిలీ ప్రశాంతంగా సాగాలని మంచి ఉద్దేశంతో అంతిమయాత్ర భవనాన్ని ఏర్పాటు చేసి, వసతుల కల్పనపై తాను ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు బొండా ఉమా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నాలం కోటేశ్వరరావు, తంగిరాల ధనలక్ష్మి, వీరు బోట్ల అరుణ,చలం, సోమన అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరులో వంద పడకల ఆసుపత్రి భవనాన్ని పరిశీలించిన వైసిపి ఇన్చార్జ్ బుట్టా రేణుక,

ఎమ్మిగనూర్ మే ,24( శ్రీ చక్ర):- ఎమ్మిగనూరు పట్టణంలోని వంద పడకల అత్యాధునిక ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మిగనూరు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యులు బుట్టా రేణుక పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివనీలకంఠ యువ నాయకుడు బుట్టా ప్రతుల్ ఆస్పత్రి నిర్మాణ భవనాలను, ఆసుపత్రిలో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యత కల్పించామని తెలిపారు .సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో ఆరోగ్య రంగ అభివృద్ధికి అపూర్వమైన నిధులను కేటాయించి, శక్తివంతమైన సదుపాయాలు కలిగిన ఆసుపత్రులు నిర్మానాలు జరిగాయని, ఎమ్మిగనూరులో రూ. 12.60 కోట్ల వ్యయంతో 03.04.2020 తేదీన అప్పటి వైసిపి ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి భూమి పూజ చేసి పనులు పరంభించడం జరిగిందని తెలిపారు. నిర్మించిన వంద పడకల ఆసుపత్రి, వైద్య రంగ ప్రగతికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. అప్పటికే ఆసుపత్రి అంతర్గత పనులు పూర్తయ్యి, మౌలిక వసతుల ఏర్పాటుకు తుది దశకు చేరుకుంది. కానీ, మేము ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్న ఈ ఆసుపత్రిని, ఎన్నికల కోడ్ కారణంగా ప్రారంభించలేకపోయాము, అని ఆమె వివరించారు. “టీడీపీ హయాంలో మిషన్ షెల్ఫ్ పై పెట్టిన ఫైళ్లతో పాటు, ఎన్నో శిలాఫలకాలను మాత్రమే ప్రజలకు చూపిస్తూ మభ్యపెట్టే నాటకాలు జరిగాయి అన్నారు. 2003లో బీవీ మోహనరెడ్డి, 2019లో బీవీ జయనాగేశ్వరరెడ్డి ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. కానీ నిర్మాణానికి అవసరమైన నిధుల్ని మంజూరు చేయలేదు. ప్రజల అవసరాలను తాకట్టు పెట్టి ఎన్నికల ముందు హడావుడిగా చేసిన కార్యక్రమాలు కేవలం రాజకీయ మాయాజాలమే. వాస్తవానికి, టీడీపీ నేతలకు అభివృద్ధిపై అవగాహన లేకుండా, ప్రచారాలకే పరిమితమయ్యారు. కానీ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ఆసుపత్రి భవనం అత్యాధునిక సాంకేతికతతో నిర్మించబడిందన్నారు. వైద్య విభాగాల్లో పీడియాట్రిక్స్, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, ఇఎన్టి, ఎన్‌ఎస్తీసియా, జనరల్ సర్జరీ, ఫిజీషియాక్టరీ, రేడియాలజీ వంటి విభాగాల ఏర్పాటుకు ప్రత్యేక వైద్యుల్ని వైకాపా ప్రభుత్వంలోని నియమించామని తెలిపారు. ఇప్పటికే 105 మందికి పైగా వైద్య సిబ్బంది నియమితులయ్యారు అని



ఆమె పేర్కొన్నారు. మానవతా విలువలపై రాజీ పడని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ టీడీపీ నేతలు ప్రజల ఆరోగ్యాన్ని తమ రాజకీయ ప్రయోజనాలకే తాకట్టు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. నిర్మాణం పూర్తి అయినా భవనానికి మౌలిక సదుపాయాలు కల్పించకుండా ప్రారంభించి తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. వీరికి ప్రజల బాగోగుల పట్ల చిత్తశుద్ధి ఉంటే, గతంలో టీడీపీ ప్రభుత్వంలో ఒక్క అడుగు ముందుకెళ్ళేవారు. వైద్య సదుపాయాల కల్పన మాటల్లో కాదు, కార్యాచరణలో చూపిస్తేనే ప్రజలు విశ్వసిస్తారు. అది వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిరూపించింది,అని బుట్టా రేణుక పేర్కొన్నారు. టీడీపీ వదిలేసిన శంకుస్థాపనలకు జీవం పోసిన వైయస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వమే. అభివృద్ధి అంటే పచ్చబొట్టులా ముద్రపడినది జగన్ పాలనలో మాత్రమే. ప్రజల బతుకు, ఆరోగ్యం, అవసరాల పట్ల నిజమైన కర్తవ్యబోధ ఉన్నదీ పార్టీ మాత్రమే,అని ఆమె వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు,ఇంచార్జులు,రాష్ట్ర స్థాయి నాయకులు,జిల్లా స్థాయి నాయకులు,నియోజకవర్గ స్థాయి నాయకులు,పట్టణ/మండల స్థాయి నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో మానసిక ప్రశాంతత : నగరపాలక కమిషనర్ రవీంద్ర బాబు





కర్నూలు స్పోర్ట్స్, మే 24 (శ్రీచక్ర) : నేటి యాంత్రిక యుగంలో యోగాతో మానసిక ప్రశాంతత లభిస్తుందని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు పేర్కొన్నారు. శనివారం యోగా మాసోత్సవం భాగంగా ఖానా-ఖజానా వద్ద ‘స్ట్రీట్ యోగా’ కార్యక్రమాన్ని నగరపాలక కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆరోగ్యమే మనకు గొప్ప ఆస్తి అని, అందరూ ఆరోగ్య భద్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. భారత్‌లో సంప్రదాయంగా వస్తున్న వ్యవస్థ ‘యోగా’ పట్ల నేడు ప్రపంచం ఆసక్తి చూపుతుందని పేర్కొన్నారు. యోగా ఆసనాలు వేస్తే రోజంతా ఉత్సాహంగా ఉంటారన్నారు. కావున నగర ప్రజలందరూ యోగాను రోజువారి దినచర్యలో అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. ఖానా-ఖజానా వద్ద నగరపాలక అధ్వర్యంలో వచ్చే నెల 21 వరకు ప్రతి రోజూ ఉదయం 6 గంటలనుండి 7వరకుయోగా ఆసనాలపైశిక్షణనిర్వహించడం జరుగుతుందన్నారు. నగర ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యోగా సంఘం కార్యదర్శి అవినాష్, యోగ శిక్షకులు అక్షర, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి2 అమెరికా మోసాలు

అమలాపురం, మే 24, ఆమెజాన్ ఆర్డర్ల పేరుతో అమెరికా పౌరుల్ని మోసం చేస్తున్న ముఠా గుట్టును అనకాపల్లి పోలీసులు ఛేధించారు. ఈశాన్య రాష్ట్రాలకు చెందిన యువతతో అనకాపల్లి కేంద్రంగా నడుస్తోన్న భారీ సైబర్ స్కామ్‌ను పోలీసులు ఛేధించారు. ఇందులో పనిచేస్తున్న వారిని అరెస్ట్ చేశారు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలో భారీ స్థాయిలో జరుగుతున్న అంతర్జాతీయ సైబర్ క్రైం గుట్టును జిల్లా పోలీసులు ఛేధించారు. నిత్యం రూ. 15-20 కోట్ల రుపాయల్ని అమెరికా పౌరుల ఖాతాల నుంచి కాజేస్తున్న ముఠా కార్యకలాపాలకు బ్రేకులు వేశారు. ఈ సైబర్ క్రైమ్ మూలాల్ని పసిగట్టే ప్రయత్నం చేస్తున్నారు. అనకాపల్లి ఎస్పీ తుహిన్ సిన్హా ఆధ్వర్యంలో రెండ్రోజుల క్రితం అచ్యుతాపురంలో కార్డన్ సెర్చ్‌లు నిర్వహించారు. ఇందులో ఓ అపార్ట్‌మెంట్‌లో అనుమానాస్పద కార్యకలాపాలు గుర్తించారు. పోలీసుల తనిఖీలు గమనించి కొందరు పారిపోయేందుకు ప్రయత్నించడంతో వారిని అదుపులోకి తీసుకున్నారు. అచ్యుతాపురం గ్రామంలోని అపార్ట్‌మెంట్‌లలో నివాసం ఉంటున్న ఈశాన్య రాష్ట్రాల యువతీయువకులు టెలికాలర్లుగా పనిచేస్తూ అమెరికా పౌరుల్ని మోసం చేస్తున్నట్టు దర్యాప్తులో గుర్తించారు. వీర్వో ఫిర్యాదుతో నిందితుల్ని అదుపులోకి తీసుకుని ప్రశ్నించడంతో అసలు నిజం బయట పడింది. నిందితులు అమెరికా పౌరులను లక్ష్యంగా చేసుకుని, అమెజాన్ కస్టమర్ సపోర్ట్ గా చెప్పుకుంటూ మోసాలకు పాల్పడుతున్నట్టు గుర్తించారు. ఈ ఘటనలో మొత్తం 33 మందిని అరెస్ట్ చేశారు. కార్డన్ సెర్చ్‌లో ఒకేసారి భారీ స్కామ్ వెలుగు చూడటంతో పోలీసులు కూడా షాక్‌కు గురయ్యారు. నిందితుల నుంచి కంప్యూటర్లు, నెట్‌వర్క్ పరికరాలు, డిజిటల్ సదుపాయాలు, రూ. 3 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. అమెరికాలోని అమెజాన్ కస్టమర్లను టార్గెట్ చేసుకుని నిందితులు మోసాలకు పాల్పడుతున్నట్టు ఎస్పీ వివరించారు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం కేంద్రంగా ఈశాన్య, ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన యువతీ యువకులతో కాల్ సెంటర్ నిర్వహిస్తున్నారు. ఈ ముఠా అమెరికా, యూరోప్ దేశాల ప్రజలను లక్ష్యంగా చేసుకుని సైబర్ మోసాలకు పాల్పడుతున్నట్టు గుర్తించినట్టు ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. ఈ నెల 20వ తేదీ అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి అందించిన సమాచారంతో అచ్యుతాపురం భోగాపురం వీధిలోని పవన్ రెసిడెన్సీతో పాటు మరో రెండు అపార్టుమెంట్లలో ఆకస్మిక సోదాలు నిర్వహించారు. అపార్ట్‌మెంట్‌లలో మేఘాలయ,సిక్కిం తదితర ఈశాన్య రాష్ట్రాలకు చెందిన 33 మంది సైబర్ నేరగాళ్లను గుర్తించారు. వారి వద్ద నుంచి 3 లక్షలు నగదు, 32 హార్డ్ డిస్కులు, 32 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ముంబై, రాజస్థాన్‌కు చెందిన పునీత్‌గోస్వామి, అవిహంత్ దాగా ఆధ్వర్యంలో ఈ కాల్ సెంటర్ నిర్వహిస్తున్నట్టు గుర్తించారు. సైబర్ మోసాల ద్వారా రోజుకు 15 కోట్ల నుంచి 20కోట్ల వరకు కాజేస్తున్నారు. సైబర్ ముఠా వీఓఐపీ కాల్స్ ఉపయోగించుకుని అమెరికాలోని అమెజాన్ కస్టమర్లకు మెసేజ్‌లు పంపుతారు. కాల్స్ చేసిన ఏదైనా వస్తువు కొన్నారా..? అని మెసేజ్ పంపుతారు. కస్టమర్ స్పందించి... కొనలేదని సమాధానం ఇస్తే.. మీ బ్యాంకు అకౌంట్ వాడుకొని ఎవరో వస్తువులు కొనుగోలు చేసినట్టు నమ్మిస్తారు. అకౌంట్ నుంచి డబ్బు పోకుండ ఎంటర్ చేస్తే బ్యాంకు ఖాతాల వివరాలు చెప్పగానే వాటి నుంచి డబ్బులు కాజేస్తున్నట్టు ఎస్పీ వివరించారు.

# ఇక సీఎంవో ప్రక్షాళన...

అమరావతి, మే 24, ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై మరికొద్ది రోజుల్లో ఏడాది కావొస్తుంది. ఏడాది పాలనలో ప్రభుత్వ పనితీరుపై భిన్నమైన అభిప్రాయాలు ఉన్నాయి. ఈ క్రమంలో కొందరు ఐఏఎస్ అధికారుల తీరుపై విమర్శలు, ఆరోపణలు కూడా వచ్చాయి. పాలనా వ్యవహారాలకు కేంద్ర స్థానమైన సీఎంఓలో కూడా త్వరలో బదిలీలు జరుగుతాయని జోరుగా ప్రచారం జరుగుతోంది. ఏపీలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటై జూన్ 4తో ఏడాది పూర్తవుతుంది. ఈ క్రమంలో ఆలిండియా సర్వీస్ అధికారుల పనితీరుపై శాఖల వారీగా ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటున్నారు. మరోవైపు ముఖ్యమంత్రి ఆశించిన స్థాయిలో సీఎంఓలో కొందరు పనితీరు లేదనే వాదనలు కూడా ఉన్నాయి. ఈ క్రమంలో శాఖల వారీగా ఐఏఎస్ అధికారుల బదిలీలతో పాటు సీఎంఓ ప్రక్షాళన కూడా జరుగుతుందని జోరుగా ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం సీఎంఓలో ఉన్న ఒకరిద్దరు అధికారులకు తప్ప మిగిలిన వారికి స్థాన చలనం తప్పదని సచివాలయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం ఏపీ సీఎం పేషీలో ఇద్దరు అధికారుల హవా నడుస్తోంది. వారిలో ఒకరు వైసీపీ ప్రభుత్వ హయంలో ఢిల్లీలో పనిచేశారు. మరొకరు వైసీపీ బాధిత అధికారిగా ప్రచారం పొందారు. ఈ క్రమంలో ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరిస్తున్న మంత్రితో కలిసి చదువుకున్న ఐఏఎస్ అధికారితో పాటు, మరో ముఖ్యమైన అధికారి తమ స్థానాలను పదిలం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. సీఎంలో ఉన్న అధికారుల్లో ఒకరు గతంలో ఢిల్లీలో పనిచేశారు. ఢిల్లీ అధికార వర్గాల్లో విస్తృత పరిచయాలు ఉన్నాయి. ఆ కోటాలోనే ఆయనకు సీఎంఓలో ప్రాధాన్యత దక్కింది. అయితే ఏడాది కాలంలో రాష్ట్రానికి ఆయన ద్వారా కలిగిన ప్రయోజనం ఏమిటనే చర్చ కూడా ప్రభుత్వ వర్గాల్లో ఉంది. మరో ముఖ్యమైన అధికారికి హిందీపై పెద్దగా పట్టు లేకపోవడం మైనస్‌గా మారింది. దీంతో యువ అధికారితో ఆయనకు దోస్తీ కుదిరింది. ప్రస్తుతం ఒకరికొకరు అండగా ఉన్న ఇద్దరు అధికారులకు మొదట్లో పొసిగేది కాదని ఆ తర్వాత పరిస్థితుల ప్రభావంతో ఇద్దరు కలిసి పోయినట్టు తెలుస్తోంది. సీఎంఓలో కీలకంగా వ్యవహరిస్తున్న ఓ అధికారి వ్యవహార శైలిపై అధికార పార్టీ నేతల్లో మొదటి నుంచి తీవ్ర అసంతృప్తి ఉంది. ఆ పార్టీ ఎమ్మెల్యేలు కూడా తమ నాయకుడికి ఆయన తీరుపై పలుమార్లు ఫిర్యాదులు చేశారు. ప్రభుత్వంలో కీలక స్థానంలో ఉన్నకీలకమైన మంత్రి తరపున వచ్చే ఆదేశాలను, సూచనలు ఆ అధికారి మొదట్లో ఖాతరు చేసేవారు కాదు. ఈ పరిణామంపై ఆ నాయకుడు అసంతృప్తిగా ఉన్నట్టు తెలియడంతో కొద్ది నెలలుగా ఆయన్ని ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ప్రచారం జరుగుతోందిమరోవైపు సీఎంఓలో కొందరు అధికారులు తమను పట్టించుకోవడం లేదని అధికార పార్టీ ఎమ్మెల్యేలు సైతం ఫిర్యాదులు చేయడంతో ప్రభుత్వం పునరాలోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. విషయం తెలియడంతో మంత్రితో సన్నిహితంగా ఉండే అధికారి మధ్యవర్తిత్వంతో యువ నాయకుడికి వివరణ ఇచ్చుకున్నట్టు ప్రచారం జరుగుతోంది. ఐఏఎస్ అధికారులకు బాధ్యతలు అప్పగించే విషయంలో అంతిమ నిర్ణయం ముఖ్యమంత్రిదే కావడంతో ఇప్పుడు బదిలీలపై ఉత్కంఠ నెలకొంది. ప్రభుత్వం మారిన వెంటనే వైసీపీ ప్రభుత్వ హయంలో తనను వేధింపులకు గురి చేశారని, పోస్టింగ్ కూడా ఇవ్వకుండా వేధించారని ఓ అధికారి ప్రభుత్వ పెద్దలకు చెప్పుకున్నారు. దీంతో ఆయనకు ముఖ్యమైన స్థానంలో పోస్టింగ్ లభించింది. ఇప్పుడు బదిలీ ప్రచారం జరుగుతుండటంతో మళ్లీ దానిని తెరపైకి తెచ్చినట్టు తెలుస్తోందివైసీపీ ప్రభుత్వంలో బాధిత అధికారిగా ఆయనకు సానుభూతి లభించింది. ప్రస్తుతం అధికారుల బదిలీ, స్థానచలనాలు తప్పవని తెలియడంతో మళ్లీ వైసీపీ బాధితులమనే అస్త్రాన్ని తెరపైకి తెచ్చినట్టు ప్రచారం జరుగుతోంది. వైసీపీ హయంలో పోస్టింగ్ దక్కక పోవడానికి అనుమతి లేకుండా అనారోగ్య కారణాలతో సెలవుపై వెళ్ళడంతో జగన్ ప్రభుత్వంలో సీఎంఓ ఆయన స్థానంలో మరొకరిని నియమించారని, దానికే ఆయన పొలిటికల్ కలరింగ్ ఇచ్చారని చెబుతున్నారు. ఐఏఎస్‌లకు వృత్తిపరమైన శిక్షణలో భాగంగా సెలవులు మంజూరు చేస్తే దానిని పొడిగించడంతో మరొకరికి ఆ బాధ్యతలు ఇచ్చారని సచివాలయ వర్గాలు గుర్తు చేస్తున్నాయిప్రస్తుతం ఏపీ ప్రభుత్వం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి నిధులు తీసుకురాగలిగిన అధికారుల అవసరం తీవ్రంగా ఉంది. ఈ క్రమంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై అవగాహన ఉన్న వారికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చింది. ఢిల్లీ స్థాయిలో పనులు చక్కబెట్టే అధికారులకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రస్తుతం ఆర్థిక శాఖకు సారథ్యం వహిస్తున్న పీయూష్ కుమార్‌కు మరో ఏడాదిన్నరలో ఆయన కేంద్ర ప్రభుత్వ కార్యదర్శిగా పదోన్నతి లభించే అవకాశం ఉంది. ఆయన ఎక్కువ కాలం రాష్ట్ర సర్వీసుల్లో కొనసాగే అవకాశాలు లేవు. నేర్పు ఉన్న అధికారుల కొరత తీవ్రంగా ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. ప్రధానంగా ఢిల్లీలో పనులు జరగాలంటే ఉత్తరాది అధికారులకు పనులు జరిగినంత సులువుగా తెలుగు అధికారుల హవా నడవదని ప్రధానంగా భాష సమస్యను అధిగమించి ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వ శాఖల కార్యదర్శుల్ని మెప్పించగలిగిన అధికారుల లోటు ఉందని ఐఏఎస్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఢిల్లీలో పనులు చక్కబెట్టగలిగి, రాష్ట్రానికి కావాల్సిన నిధుల్ని తెప్పించడంలో ఏపీ క్యాడర్ అధికారులు వెనుకబడుతున్నారనే ప్రచారం కూడా ఉంది. ప్రస్తుతం రాష్ట్రానికి చెందిన అధికారికి, మరో అధికారి సంప్రదింపుల విషయంలో, ఉత్తర ప్రత్యుత్తరాలు జరపడంలో సాయం చేస్తున్నా అవి పెద్దగా వర్కౌట్ కావడం లేదని తెలుస్తోంది. కీలకమైన పోస్టింగ్‌లో ఉన్న మరో యువ అధికారి పనితీరుపై కూడా సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఏడాది కాలంలో ముఖ్యమైన బాధ్యతల్లో ఉన్నా ఆయన ప్రభావాన్ని చూపలేకపోయారని చెబుతున్నారు. పోస్టింగ్ విషయంలో ప్రభుత్వ అధినేతను ప్రసన్నం చేసుకున్న వారికే ప్రాధాన్యత లభిస్తుండటంతో త్వరలో జరిగే ప్రక్షాళనలో తమ స్థానాలను పదిలం చేసుకోవాలని ఎవరికి వారు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రస్తుతం సీఎంఓలో ఉన్న అధికారుల్లో ఒక్కరిద్దరిని మాత్రమే ఖచ్చితంగా కొనసాగిస్తారని మిగిలిన వారి స్థానాల్లో మార్పు తప్పదని రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఇటీవల కొందరి పనితీరుపై పత్రికల్లో పతాక స్థాయిలో కథనాలు రావడంతో ఐఏఎస్ బదిలీల్లో ఏమి జరుగనుందనే ఆసక్తి నెలకొంది.

# రాజధానిపై వైసీపీ.. యూటర్న్...

విజయవాడ, మే 24, ఆంధ్రప్రదేశ్ రాజధాని విషయంలో వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ఆలోచనల్లో మార్పు వచ్చిందా.. పోగొట్టుకున్న చోటే వెదుక్కోవడానికి సిద్ధమయ్యారా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఏపీ రాజధానికి అవసరమైన నిర్మాణాల విషయంలో చేసిన కామెంట్ల వెనుక వ్యూహమేమిటనే చర్చ మొదలైంది. వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఏపీ రాజధాని నిర్మాణంపై చేసిన వ్యాఖ్యల వెనుక అంతరార్థం ఏమిటనే సందేహాలు అందరిలో నెలకొన్నాయి. అమరావతి నిర్మాణ వ్యయంపై జగన్ లేవనెత్తిన ప్రశ్నలు, ఎక్కడ పోగొట్టుకున్నారో అక్కడే తిరిగి దక్కించుకోవాలని భావిస్తున్నట్టు స్పష్టమవుతోంది. ఏపీ రాజధాని అమరావతి నిర్మాణ పనుల టెండర్లపై వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ఆరోపణలు చర్చనీయాంశం అయ్యాయి. రాజధాని నిర్మాణ పనుల అంచనాలు భారీగా పెంచడం వెనుక పెద్ద ఎత్తున ముడుపులు చేతులు మారాయని జగన్ ఆరోపించారు. మొబిలైజేషన్ అడ్వాన్సులు చెల్లించి వాటి ద్వారా ముందే ముడుపులు వసూలు చేస్తున్నారని, జ్యుడిషియల్ ప్రివ్యూ రద్దు చేయడం వెనుక అసలు కారణం ఇదేనని ఆరోపిస్తున్నారు. అమరావతిలో 50వేల ఎకరాల్లో రాజధాని పనులకు రూ. 77వేల కోట్లు ఖర్చు చేస్తూ మరో 50వేల ఎకరాలను సేకరించాలనే ప్రతిపాదనల్ని కూడా జగన్ తప్పు పడుతున్నారు. వేల కోట్లను ఒకే ప్రాంతంలో ఖర్చు చేయడాన్ని తప్పు పడుతున్నారు. ఈ క్రమంలో విజయవాడ-గుంటూరు మధ్య రాజధాని భవనాల నిర్మాణం చేపట్టాలని జగన్ డిమాండ్ చేశారు. ఏపీ సీఎంగా జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాటు పనిచేశారు. బాధ్యతలు చేపట్టిన వెంటనే 2019లో ఏపీలో ఇసుక తవ్వకాలపై నిషేధం విధించారు. దాదాపు 9నెలల పాటు ఇసుక తవ్వకాలపై ఆంక్షలు కొనసాగాయి. వైసీపీ ప్రభుత్వ ప్రాధాన్యతల్లో అమరావతి నిర్మాణం లేకపోవడంతో ఆ పనులు కూడా ఆపేశారు. ఇసుక తవ్వకాలు, అమ్మకాలపై నిషేధం విధించడంతో ఏపీలో ఒక్కసారిగా నిర్మాణ రంగం కుదేలైంది. ప్రధానంగా కృష్ణా తీరంలో ఉండే విజయవాడ, గుంటూరు నగరాల్లో రియల్ ఎస్టేట్ ఆరేళ్ల తర్వాత కూడా ఇంకా కోలుకోలేదు. 2019 డిసెంబర్‌లో ముఖ్యమంత్రి హోదాలో జగన్ అసెంబ్లీ వేదికగా మూడు రాజధానుల ప్రకటన చేశారు. పరిపాలనా రాజధానిని విశాఖపట్నం తరలించనున్నట్టు ప్రకటించారు. న్యాయ రాజధాని కర్నూలు, శాసన రాజధాని అమరావతిలో కొనసాగిస్తామని చెప్పారు. దీనిని రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులు, విపక్షాలు వ్యతిరేకించాయి. దాదాపు నాలుగున్నరేళ్ల పాటు ఇదే డ్రామా కొనసాగింది. విశాఖపట్నం రాజధానిగా చేసుకుని పరిపాలన సాగించాలని జగన్మోహన్ రెడ్డి చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. విశాఖ రాజధాని ప్రకటన ఎందుకు చేశారో, ఎందుకు వెళ్లలేకపోయారనే దానిపై కూడా స్పష్టత లేదు. మొదట్లో కోవిడ్ కారణంగా జాప్యం జరిగిందని ప్రచారం జరిగినా ఆ తర్వాత పొలిటికల్ డ్రామాతో కాలం గడిచిపోయింది. ఇటు అమరావతి నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేసి అటు విశాఖపట్నం వెళ్లలేక 2024 ఎన్నికల్లో పరాజయాన్ని మూటగట్టుకోవాల్సి వచ్చింది. రాజధానికి అవసరమైన భవనాలను 500 ఎకరాల్లో కట్టేయాలని జగన్ కూటమి ప్రభుత్వానికి సూచించారు. విజయవాడ-గుంటూరు మధ్యలో నాగార్జున యూనివర్శిటీ సమీపంలో 500 ఎకరాల్లో ప్రభుత్వ భవనాలు నిర్మిస్తే రెండు నగరాల్లో కలిసిపోతాయని ప్రభుత్వంపై పెద్దగా భారం ఉండదని సూచించారు. రాజధాని నిర్మాణానికి వేల కోట్లు ఖర్చు చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్న జగన్.. తాను అధికారంలో అదే 500 ఎకరాల్లో విజయవాడ-గుంటూరు మధ్య శాశ్వత భవనాలను నిర్మించే ప్రయత్నాలు ఎందుకు చేయలేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి నివాసం ఉంటున్న తాడేపల్లిలో 2019 ఎన్నికల్లో వైసీపీకి గట్టి పట్టు ఉండేది. 2024 ఎన్నికల నాటికి అది తారుమారైంది. విజయవాడ నగరంలో తగినన్ని భూములు లేకపోవడంతో గుంటూరు జిల్లా తాడేపల్లి వైపు నగరం విస్తరించాల్సి ఉన్నా వైసీపీ ప్రభుత్వ విధానాలతో రియల్ ఎస్టేట్ నిర్మాణాలు ఎక్కడివక్కడ నిలిచిపోయాయి. 2019కు ముందు వైసీపీకి చెందిన ఎమ్మెల్యేలు తాడేపల్లి పరిసర ప్రాంతాల్లో మొదలు పెట్టిన రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు ముందుకు సాగక రైతులకు చెల్లించిన అడ్వాన్సులు కూడా వదిలేసుకున్నారు. విజయవాడ-గుంటూరు మధ్య సహజంగా జరగాల్సిన అభివృద్ధి కూడా జగన్ హయంలో మందగించిందనే విమర్శలు ఉన్నాయి.

# స్పోర్ట్స్ న్యూస్

## టెస్టు రిటైర్మెంట్‌పై కోహ్లీ నాతో ఏప్రిల్‌లోనే మాట్లాడాడు : చీఫ్ సెలెక్టర్ అగార్కర్




ముంబై : దిగ్గజ బ్యాటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ లేకుండా.. ఇంగ్లండ్ టూర్‌కు ఇండియన్ జట్టు రెడీ అయ్యింది. ఆ ఇద్దరు మేటి బ్యాటర్లు ఇటీవల టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇంగ్లండ్ టూర్ కోసం ఇవాళ 18 మంది సభ్యుల బృందాన్ని ప్రకటించిన సమయంలో.. భారత చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. కోహ్లీ, రోహిత్ రిటైరయ్యారని, వాళ్ల స్థానాన్ని భర్తీ చేయడం కష్టమని అగార్కర్ పేర్కొన్నారు. అయితే ఇంగ్లండ్ టూరులో ఇతర ఆటగాళ్లు వారి పాత్రలను పోషిస్తారని ఆశిస్తున్నట్లు చీఫ్ సెలెక్టర్ తెలిపారు.మే 7వ తేదీన రోహిత్ టెస్టు క్రికెట్‌కు వీడ్కోలు పలికారు. మే 12వ తేదీన కోహ్లీ కూడా టెస్టులకు గుడ్‌బై చెప్పాడు. ఆ ఇద్దరూ క్రికెట్‌లో పెద్ద ప్లేయర్లు అని, అలాంటి ఆటగాళ్లు రిటైర్ అయితే, వాళ్ల స్థానాన్ని నింపడం కష్టమైన పని అని, కానీ ఇతరులు దాన్ని అవకాశంగా మలుచుకుంటారని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఆ ఇద్దరు సూపర్‌స్టార్ల స్థానంలో లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ సాయి సుదర్శన్, మరో బ్యాటర్ కరుణ్ నాయర్‌ను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు.గత నెలలోనే కోహ్లీ టెస్టు రిటైర్మెంట్ గురించి తనతో సంప్రదించినట్లు చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ వెల్లడించారు. చాంపియన్స్ ట్రోఫీ తర్వాత అతను తన టెస్టు క్రికెట్ గురించి అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్లు తెలిపారు. బీసీసీఐ సెలెక్షన్ కమిటీని అతను ఆశ్రయించాడని, ఎంత ఆడాలో అంత ఆడినట్లు చెప్పాడని, ప్రమాణాలకు తగినట్లు ఆడలేనని భావిస్తున్న క్షణంలో ఆ నిర్ణయాన్ని గౌరవించాల్సి ఉంటుందన్నాడు.ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో కోహ్లీ పెర్త్ టెస్టులో సెంచరీ చేశాడు. కానీ అయిదు టెస్టుల సిరీస్‌లో అతను కేవలం 190 రన్స్ మాత్రమే చేశాడు. ఆ సిరీస్‌లో అతని బ్యాటింగ్ సగటు 23గా ఉంది. తొలి టెస్టు తర్వాత జట్టుతో చేరిన రోహిత్ కూడా ఎక్కువ ప్రభావం చూపలేకపోయాడు. ఆ సిరీస్‌లో అతను 6.2 సగటుతో కేవలం 31 రన్స్ మాత్రమే చేశాడు. సిడ్నీ టెస్టులో అతను ఆడలేదు. ఆ సిరీస్ పర్ఫార్మెన్స్ ఆధారంగా వాళ్ల రిటైర్మెంట్ అంశంపై పునరాలోచన చేయలేకపోయినట్లు అగార్కర్ తెలిపాడు. అయితే 2025-27 వరల్డ్ టెస్టు చాంపియన్‌షిప్‌ను దృష్టిలో పెట్టుకుని యువ బ్యాటర్లను ఎంపిక చేయాల్సి వచ్చిందన్నాడు.ఆటగాళ్లు ఎవరైనా రిటైర్మెంట్ నిర్ణయం తీసుకుంటే, అది తనకు సంబంధం లేనిదని, రిటైర్మెంట్ అనేది వ్యక్తిగతమైన నిర్ణయమని, కొత్త డబ్ల్యూటీసీ సైకిల్ ప్రారంభమైందని, మళ్లీ జట్టును నిర్మించే పనిలో పడినట్లు అగార్కర్ తెలిపారు. ఫేర్‌వెల్ కోసం ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లాలని కోహ్లీ భావించినట్లు ఊహాగానాలు వినిపించాయి. నిజానికి కోహ్లీయే రిటైర్మెంట్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## రజత్ పాటిదార్‌కు షాక్.. రూ.24లక్షల జరిమానా విధించిన ఐపీఎల్ పరిపాలన..!


సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో ఓటమిపాలైన రాయల్ చాలెంజర్స్ బెంగళూరుకు షాక్ తగిలింది. ఆ జట్టు కెప్టెన్ రజత్ పాటిదార్‌కు రూ.24లక్షల జరిమానా విధించారు. సన్‌రైజర్స్ కెప్టెన్ పాట్ కమిన్స్‌కు సైతం స్లో ఓవర్ రేట్ కారణంగా జరిమానా విధించారు. ఈ సీజన్‌లో ఐపీఎల్ ప్రవర్తనా నియమావళి.. తొలిసారిగా స్లో ఓవర్‌రేట్ రావడంతో కేవలం రూ.12లక్షల జరిమానా విధించారు. నిర్ణీత ఓవర్ల కోటాను సమయంలోగా



వేయకపోవడంతో ఇది రెండోసారి. దాంతో రజన్ పాటిదార్‌కు ఐపీఎల్ పరిపాలన రూ.24లక్షల జరిమానా విధించింది.ఇంపాక్ట్ ప్లేయర్‌తో సహా మిగిలిన ప్లేయింగ్ పదకొండు మంది సభ్యులకు వ్యక్తిగతంగా రూ.6 లక్షలు.. లేదంటే మ్యాచ్ ఫీజులో 25 శాతం, ఏది తక్కువైతే అది జరిమానాగా విధించనున్నట్లు తెలిపింది. షాకింగ్ విజయం ఏంటంటే.. ఆర్‌సీబీ జట్టు ముందుగా బౌలింగ్ చేసింది. ఈ మ్యాచ్‌లో రజత్ కాకుండా.. జితేశ్ శర్మ కెప్టెన్‌గా వ్యవహరించాడు. రజత్ ఇంపాక్ట్ ప్లేయర్‌గా బ్యాటింగ్‌కు వచ్చాడు. అయినా ఈ మ్యాచ్‌లో రూ.24లక్షల జరిమానా విధించారు. రెగ్యులర్ కెప్టెన్ పాటిదార్ కావడంతో జరిమానా విధిస్తూ నిర్ణయం తీసుకున్నారు.ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.22 ప్రకారం.. సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ పాట్ కమిన్స్‌కు రూ.12లక్షల జరిమానా విధించారు. సన్‌రైజర్స్ ఇప్పటికే ఐపీఎల్ ప్లేఆఫ్స్ నుంచి నిష్క్రమించింది. ఆర్‌సీబీ ప్లేఆఫ్‌లోకి దూసుకెళ్లింది. సన్‌రైజర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆర్‌సీబీ 42 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఐపీఎల్ చివరి మ్యాచ్‌ను సన్‌రైజర్స్ ఈ నెల 27న లక్నో సూపర్ జెయింట్స్‌తో ఆడనున్నది.ఆర్‌సీబీతో జరిగిన మ్యాచ్‌లో నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 231 పరుగులు చేసిన ఎస్ఆర్‌హెచ్.. ఆ తర్వాత 19.5 ఓవర్లలోనే 189 పరుగులకు ఆర్‌సీబీని ఆల్ అవుట్ చేసింది. సన్‌రైజర్స్‌పై ఓటమితో ఆర్‌సీబీ పాయింట్ల పట్టికలో తొలి రెండుస్థానాలకు చేరుకోవడం కష్టంగా మారింది. ఈ మ్యాచ్‌లో ఇషాన్ కిషన్ 48 బంతుల్లో 94 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అతనికే ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. ఈ మ్యాచులో ఇషాన్ ఏడు ఫోర్లు, ఐదు సిక్సర్లు బాదాడు.

## ఇంగ్లాండ్ పర్యటనకు భారత జట్టు.. ఇండియా-ఏ నుంచే తొమ్మిది మంది సీనియర్ జట్టులో ఛాన్స్..!

ఇంగ్లాండ్‌తో ప్రారంభం కానున్న ఐదు మ్యాచుల టెస్ట్ సిరీస్ కోసం బీసీసీఐ భారత జట్టును ప్రకటించింది. చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలెక్షన్ కమిటీ ముంబయిలో విలేకరుల సమావేశంలో ప్రకటించింది. భారత జట్టుకు కెప్టెన్‌గా యువ బ్యాట్స్‌మెన్ శుభ్‌మన్ గిల్ వ్యవహరించనున్నాడు. రోహిత్ శర్మ స్థానంలో గిల్‌కు బీసీసీఐ బాధ్యతలు అప్పగించింది. భారత




జట్టు పర్యటకు ముందు ఇంగ్లాండ్ ఏ జట్టు ఇంగ్లాండ్ లయన్స్‌తో రెండు టెస్టులు ఆడనున్నది. ఈ మ్యాచుల కోసం బీసీసీఐ ఇప్పటికే జట్టును ప్రకటించింది. ఇంగ్లాండ్ లయన్స్‌తో జరిగే ఇండియా-ఏ జట్టుకు ఎంపికైన తొమ్మిది మంది ప్లేయర్స్ సీనియర్ జట్టులోనూ చోటు దక్కించుకున్నారు. ఇందులో శుభ్‌మన్ గిల్‌తో పాటు సాయి సుదర్శన్ సైతం ఉన్నారు.ఇండియా-ఏ.. ఇంగ్లాండ్ లయన్స్ మధ్య జరిగే ఈ రెండు మ్యాచులు కాంటర్‌బరీ, నార్తాంప్టన్‌లో జరుగనున్నాయి. ఇండియా-ఏ, ఇంగ్లాండ్ లయన్స్ మధ్య తొలి మ్యాచ్ మే 30 నుంచి జూన్ 2 వరకు జరుగుతుంది. రెండో మ్యాచ్ జూన్ 6 నుంచి 9 వరకు నార్తాంప్టన్‌లో జరుగుతుంది. ఆ తర్వాత జూన్ 13 నుంచి 16 వరకు ఇంట్రా స్క్వాడ్ మ్యాచులను టీమిండియా ఆడుతుంది. జూన్ నుంచి భారత్-ఇంగ్లాండ్ సీనియర్ జట్ల మధ్య తొలి టెస్టు మొదలవుతుంది. భారత-ఏ జట్టుతో పాటు సీనియర్ జట్టులో చోటు దక్కించుకున్న తొమ్మిది ఆటగాళ్లలో శుభ్‌మన్ గిల్, అభిమన్యు ఈశ్వరన్, యశస్వి జైస్వాల్, కరుణ్ నాయర్, ధ్రువ్ జురెల్, నితీశ్ కుమార్ రెడ్డి, శార్దూల్ ఠాకూర్, ఆకాష్ దీప్, సాయి సుదర్శన్ ఉన్నారు.ర్ఫరాజ్ ఖాన్, హర్షిత్ రాణాతో సహా 11 మంది ఆటగాళ్లు ఉన్నారు. అయితే, ఇండియా ఏ జట్టుకు ఎంపికైన సర్ఫరాజ్, హర్షిత్, ఇషాన్ కిషన్, మానవ్ సుతార్, తనుష్ కోటియన్, ముఖేష్ కుమార్, అన్షుల్ కాంబోజ్, ఖలీల్ అహ్మద్, రితురాజ్ గైక్వాడ్, తుషార్ దేశ్‌పాండే, హర్ష్ దూబె సీనియర్ జట్టులో చోటు దక్కించుకోలేకపోయారు. సర్ఫరాజ్, హర్షిత్ ఇద్దరు సీనియర్ జట్టులో చోటు లభించకపోవడంతో అందరూ ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ ఇద్దరు ఆటగాళ్లు జట్టులో చోటు కోసం పోటీపడ్డారు. సర్ఫరాజ్, హర్షిత్ బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ కోసం ఆస్ట్రేలియాలో పర్యటించిన భారత జట్టులో చోటు దక్కింది. తాజాగా ఇంగ్లాండ్ పర్యటనలో ఇండియా-ఏ జట్టుకు మాత్రమే ఎంపికయ్యారు.శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వికెట్ కీపర్-వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, " రెడ్డి, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, శార్దూల్ ఠాకూర్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాష్ దీప్, అర్షదీప్ సింగ్, కుల్దీప్ యాదవ్.

## అప్పటికంటే ఇప్పుడు ఓడిపోవడం బెటర్: ఫిల్ సాల్ట్



లక్నో: ఐపిఎల్ 18వ సీజన్‌లో భాగంగా శుక్రవారం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్‌ఆర్‌హెచ్) విజయం సాధించింది. ఈ ఓటమితో ఆర్‌సిబి పాయింట్స్ టేబుల్‌లో మూడో స్థానానికి పడిపోయింది. అయితే ఈ మ్యాచ్‌లో ఓడిపోవడమే మేలని ఆర్‌సిబి ఆటగాడు ఫిల్‌సాల్ట్ అభిప్రాయపడ్డాడు. 'మా జట్టు ఇప్పటికే ప్లేఆఫ్స్‌కి అర్హత సాధించింది.. కానీ, మ్యాచ్‌లో ఓడిపోవడానికి ఎవరూ ఇష్టపడరూ.. అయితే ఎలిమినేటర్‌లో ఓడిపోవడం కంటే.. ఇప్పుడు ఓడిపోవడమే బెటర్' అని సాల్ట్ అన్నాడు.అయితే ఆర్‌సిబి తాత్కాలిక కెప్టెన్ జితేశ్ శర్మ కూడా ఇలానే అన్నాడు. 'ఈ ఓటమి మంచిదే' అంటూ అతను సోషల్‌మీడియాలో పోస్ట్ పెట్టాడు. అయితే ఇది అతన్ని ఇబ్బందుల్లో పడేసేలా ఉండటంతో.. భారత మాజీ ఆటగాడు.. సవరణ చేశారు. 'ప్లేఆఫ్స్‌నకు ముందు ఈ ఓటమి ఓ మేలుకొలుపు. లోపాలు సరిదిద్దుకొని, ముఖ్యమైన మ్యాచుల్లో తిరిగి పుంజుకొనే అవకాశం లభిస్తుంది' అని శాస్త్రి పేర్కొన్నారు. కాగా, నిన్నటి మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ (ఎస్‌ఆర్‌హెచ్) నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 231 పరుగులు చేయగా.. ఆర్‌సిబి (ఆర్‌సిబి) 19.5 ఓవర్లలో 189 పరుగులకు ఆలౌట్ అయింది.

## జితేష్ చేసిన తప్పుకి పాటిదర్‌కు భారీ జరిమానా




ఐపిఎల్ 18వ సీజన్‌లో భాగంగా శుక్రవారం సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 42 పరుగుల తేడాతో ఓటమిపాలైన విషయం తెలిసిందే. ఫలితంగా టేబుల్‌లో రెండో స్థానంలో ఉన్న ఆర్‌సిబి.. మూడో స్థానానికి పడింది. ఈ బాధ నుంచి తేరుకొనే లోపే ఆర్‌సిబి కెప్టెన్ రజత్ పాటిదర్‌కు మరో షాక్ తగింది. సన్‌రైజర్స్‌తో మ్యాచ్‌లో స్లో ఓవర్ రేటు కారణంగా కెప్టెన్ పాటిదర్‌కు ఐపిఎల్ అడ్వైజరీ కమిటీ.. రూ.24 లక్షల జరిమానా విధించింది.దీంతో పాటు జట్టులో ఉన్న ఇంపాక్ట్ ప్లేయర్ సహా అందరూ రూ.6 లక్షలు లేదా మ్యాచ్ ఫీజులో 25 శాతం జరిమానాగా చెల్లించాలని ఆదేశించింది. ఈ సీజన్‌లో ఆర్‌సిబి స్లో ఓవర్ రేటు నమోదు చేయడం ఇది రెండోసారి. అందుకే అంతటి భారీ జరిమానా పడింది. అయితే మ్యాచ్‌లో కెప్టెన్‌గా జితేష్ శర్మ వ్యవహరించినప్పటికీ.. పూర్తిస్థాయి కెప్టెన్ పాటిదరే కావడంతో రూల్స్ ప్రకారం అతనే జరిమానా చెల్లించాలి. దీంతో పాటు ఇదే మ్యాచ్‌లో అదే స్లో ఓవర్ రేటు కారణంగా సన్‌రైజర్స్ కెప్టెన్ పాట్ కమ్మిన్స్‌కి కూడా జరిమానా పడింది. ఐపిఎల్ ప్రవర్తనా నియవావళి ప్రకారం కమ్మిన్స్ తొలిసారి స్లో ఓవర్ రేటు మెయింటేన్ చేసినందుకు అతనికి రూ.12 లక్షలు జరిమానా విధించారు.

## బుమ్రా అన్ని మ్యాచ్‌లకు అందుబాటులో ఉండడంలేదు: అజిత్

ముంబయి: టీమిండియా ఇంగ్లాండ్ టూర్ జూన్ 20 నుంచి ప్రారంభం కానుందని బిసిసిఐ చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ తెలిపారు. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్టులో సిరీస్‌లో టీమిండియా ఐదు మ్యాచ్‌లు ఆడనుందన్నారు. టీమ్ ఇండియా జట్టును ప్రకటించిన నేపథ్యంలో అజిత్ మీడియాతో మాట్లాడారు. టీమ్‌ఇండియా పాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా గాయాలు పాలు కావడంతో అన్ని మ్యాచ్‌లకు అందుబాటులో ఉండడంలేని, అదుకే అతడి కెప్టెన్ గా ఎంపిక చేయలేదని అగార్కర్ వెల్లడించారు. టీమిండియా టెస్ట్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ ఎంపిక చేసిన విషయం తెలిసిందే. ఇంగ్లాండ్‌తో జరిగే టెస్టు సిరీస్‌కు టీమిండియా జట్టును బిసిసిఐ ప్రకటించింది. బ్యాట్స్ మెన్ సుదర్శన్, ఫేస్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ తొలిసారి భారత టెస్టు జట్టులో చోటు దక్కించుకున్నారు. తొమ్మిది ఏళ్ల తర్వాత కరుణ్ నాయర్‌కు పిలుపు వచ్చింది.టీమిండియా జట్టు: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్(వైఎస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, కెఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమాన్యు ఈశ్వరన్, కరుణ్ నాయిర్, నితీష్ కుమార్ రెడ్డి, రవీంద్రజడేజా, ధృవ్ జురెల్, వాషింగ్టన్ సుందర్, షార్ధూల్ ఠాగూర్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మాద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్, అర్షదీప్ సింగ్



# ముఖంపై దుప్పటి కప్పుకుని నిద్రపోతున్నారా?



ముఖంపై దుప్పటి కప్పుకుని నిద్రపోవడం అనేది చాలామందికి ఇష్టమైన అలవాటు. దీని వల్ల చాలా రకాల ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఆరోగ్యం పరంగా చూస్తే ఇది చాలా ప్రమాదకరమైన అలవాటు. దీని వల్ల చాలా రకాల ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి, ఈ అలవాటును మార్చుకోవడానికి ప్రయత్నించాలి. ఆరోగ్యంగా ఉండాలంటే మంచి నిద్ర అవసరం. అందుకే, ఆరోగ్యకరమైన నిద్ర అలవాట్లను పాటించడం చాలా ముఖ్యం. ముఖంపై దుప్పటి కప్పుకుని నిద్రపోవడం వల్ల వచ్చే సమస్యలు: ఊపిరితిత్తుల సమస్యలు: ముఖంపై దుప్పటి కప్పుకున్నప్పుడు శరీరానికి సరిపడా ఆక్సిజన్ అందదు. దీని వల్ల ఊపిరి తీసుకోవడం కష్టమవుతుంది. దీర్ఘకాలంలో ఊపిరితిత్తులకు సంబంధించిన సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. దుప్పటిలోని కార్బన్ డయాక్సైడ్ శరీరంలోకి వెళ్లి, ఆక్సిజన్ తక్కువగా అందడం వల్ల ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది, తలనొప్పి, ఆస్తమా వంటి సమస్యలు వచ్చే అవకాకశం ఉంది. "తాటి ముంజలను తింటే ఏమవుతుందో తెలుసా?" చర్మ సమస్యలు: దుప్పటిలోని మురికి, చెమట చర్మానికి హాని కలిగిస్తాయి. దీని వల్ల ముఖంపై మొటిమలు, అలర్జీలు వచ్చే అవకాశం ఉంది. అలాగే, చర్మం రంగు మారడం, ముడతలు పడడం వంటి సమస్యలు కూడా వచ్చే అవకాదం ఉంది. గుండె సమస్యలు: శరీరానికి సరిపడా ఆక్సిజన్ అందకపోవడం వల్ల గుండెపై భారం పెరుగుతుంది. దీని వల్ల గుండెకు సంబంధించిన సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. మెదడుకు హాని: దీర్ఘకాలంగా ముఖంపై దుప్పటి కప్పుకుని నిద్రపోవడం వల్ల మెదడుకు సరిపడా ఆక్సిజన్ అందకపోవడం వల్ల మెదడుకు హాని కలిగే ప్రమాదం ఉంది. "ముఖం మీద ముడతలు రాకుండా యవ్వనంగా కనబడాలంటే ఏం చెయ్యాలి?" జుట్టు రాలడం: దుప్పటి వల్ల జుట్టు మూలాలు దెబ్బతింటాయి. దీని వల్ల జుట్టు రాలడం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ముఖంపై దుప్పటి కప్పుకోకుండా ఎలా నిద్రించాలి? చలికాలంలో చలి వల్ల ముఖంపై దుప్పటి కప్పుకోవడం సహజం. కానీ, రుమాలు లేదా లైట్ వెయిట్ బ్లాంకెట్‌తో ముఖం కప్పుకోవచ్చు. క్రమం తప్పకుండా గదిని గాలి వెళ్లేలా చూడాలి. వేడి నీటితో స్నానం చేయడం వల్ల శరీరాన్ని వెచ్చగా ఉంచుతుంది. వెచ్చని దుస్తులు ధరించడం వల్ల చలిని తట్టుకునే శక్తిని పెంచుతుంది. చలికాలంలో దుప్పటి కప్పుకోవడం అలవాటు చేసుకున్నవారు, ఊపిరితిత్తుల సమస్యలు, గుండె జబ్బులు ఉన్నవారు ముఖంపై దుప్పటి కప్పుకోవడం మరింత ప్రమాదకరం. నిద్రించే ముందు గదిని వెలుగులతో నింపి, ప్రశాంతంగా ఉండేలా చూసుకోవాలి. రాత్రి సమయంలో తేలికపాటి భోజనం చేయడం మంచిది. నిద్రించే ముందు మొబైల్, టీవీ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను ఉపయోగించకూడదు. రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం మంచిది.

# చలికాలంలో యాపిల్ తింటే ఏమౌతుందో తెలుసా..?



"రోజూ ఒక యాపిల్ తింటే, వైద్యుడి అవసరం ఉండదు" అనే పాత సామెతను మీరు విని ఉంటారు. ఈ సామెతలో ఎంతో నిజం దాగి ఉంది. యాపిల్ పండు అనేది పోషకాల గని. ఇందులో విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి.ఇవి మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అయితే కొన్ని సందర్భాల్లో యాపిల్ తినడం వల్ల కొన్ని సమస్యలు తలెత్తవచ్చు. ఏ పండునైనా అధికంగా తింటే జీర్ణ సమస్యలు, వాయువు, అజీర్ణం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. యాపిల్ కూడా అంతే.యాపిల్ గింజల్లో అమిగ్డాలిన్ అనే పదార్థం ఉంటుంది. దీనిని మనం ఎక్కువ మొత్తంలో తీసుకుంటే హానికరం. అయితే కొన్ని గింజలు తినడం వల్ల ప్రాణాంతకం కాదు.కొంతమందికి యాపిల్స్ పట్ల అలర్జీ ఉండవచ్చు. అలాంటి వారు యాపిల్స్ తినకూడదు.యాపిల్స్ ఆమ్లంగా ఉంటాయి. ఎక్కువ మొత్తంలో తింటే దంతాల ఎనామిల్‌పై ప్రభావం పడవచ్చు. ఆపిల్ లవర్స్‌కు మోస్ట్ అవైటెడ్ అప్‌డేట్.. మొదటిసారి పలు కొత్త ఫీచర్స్ పరిచయం" చలికాలంలో యాపిల్ తినడం వల్ల వచ్చే నష్టాల కంటే ప్రయోజనాలే ఎక్కువ.యాపిల్‌లో ఉండే విటమిన్ సి శరీర రోగ నిరోధక శక్తిని పెంచుతుంది.యాపిల్‌లో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.యాపిల్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు గుండె ఆరోగ్యానికి మంచిది. యాపిల్ తినడం వల్ల కేలరీలు తక్కువగా ఉంటాయి మరియు ఫైబర్ ఎక్కువగా ఉంటుంది కాబట్టి బరువు తగ్గడానికి సహాయపడుతుంది. యాపిల్ ఒక ఆరోగ్యకరమైన పండు. అయితే ఏదైనా ఆహారం అధికంగా తినడం మంచిది కాదు. అందుకే యాపిల్‌ను మితంగా తీసుకోవడం మంచిది. మీకు ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటే డాక్టర్‌ను సంప్రదించి ఆపిల్ తినడం గురించి తెలుసుకోవడం మంచిది.

# కోడిగుడ్డుతో పాటు వీటిని అస్సలు తినొద్దు.. తిన్నారో..?

కోడిగుడ్డు పోషకపరంగా సమృద్ధిగా ఉండే ఆహారం. ఇది ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు వంటి అనేక శక్తివంతమైన పోషకాలను అందిస్తుంది. అయితే, కొన్నిపదార్థాలను కోడిగుడ్డు తిన్న వెంటనే తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి హానికరం కావచ్చు. ఇవి జీర్ణ సమస్యలు, విషపూరితం, లేదా శరీరానికి అనవసరమైన ప్రభావాలను కలిగించవచ్చు. కాబట్టి కోడిగుడ్డు తిన్న తర్వాత ఏ ఆహారాలు తీసుకోవద్దో తెలుసుకోవడం చాలా ముఖ్యం. 1. పాల ఉత్పత్తులు కోడిగుడ్డు తిన్న తర్వాత వెంటనే పాలు లేదా పాల ఉత్పత్తులు (మరువండి కాఫీ, లస్సీ, మజ్జిగ) తినడం హానికరం. కోడిగుడ్డు – పాలు రెండూ ప్రోటీన్లలో అధికంగా ఉంటాయి. వీటిని ఒకేసారి తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థపై ఒత్తిడి పడుతుంది, ఇది అజీర్ణం, అసౌకర్యాన్ని కలిగించవచ్చు. "సామాన్యులకు షాక్.. కొండ దిగనంటున్న కోడిగుడ్డు ధరలు!" 2. చేపలు కోడిగుడ్డు తిన్న తర్వాత చేపలను తినడం పూర్తిగా నివారించాలి. కోడిగుడ్డు, చేపలు రెండూ ప్రోటీన్ సమృద్ధిగా ఉంటాయి, కానీ వీటి జీర్ణప్రక్రియలో తేడా ఉంటుంది. వీటిని కలిపి తినడం వల్ల ఫుడ్ పాయిజనింగ్, అలర్జీ, లేదా చర్మ సమస్యలు వచ్చే అవకాశాలు ఉన్నాయి. 3. పండ్లు కోడిగుడ్డు తిన్న వెంటనే నిమ్మకాయ, నారింజ వంటి అమ్లపు పండ్లు తినడం వల్ల జీర్ణ సమస్యలు తలెత్తవచ్చు. గుడ్లలోని ప్రోటీన్, పండ్లలోని యాసిడ్ పరస్పరం ప్రతికూలంగా పనిచేయవచ్చు, ఫలితంగా అసిడిటీ లేదా గ్యాస్ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. 4. ఎలక్ట్రోలైట్ డ్రింక్స్ గుడ్డు తిన్న వెంటనే ఎలక్ట్రోలైట్ డ్రింక్స్ తాగితే సమస్యలను కలిగిస్తుంది. ఇది శరీరంలో ఫాస్పరస్ , కాల్షియం లాంటి ఖనిజాల సమతుల్యతను దెబ్బతీసే అవకాశం ఉంది. "భారీగా పెరిగిన చికెన్ ధర" ఖనీలివతీవట ఃఎ 5.చక్కెర అధికంగా ఉండే ఆహారాలు గుడ్డు తిన్న వెంటనే చాక్లెట్స్, కేకులు, లేదా ఇతర షుగర్ అధికంగా ఉండే ఆహారాలు తీసుకోవడం అనారోగ్యకరం. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను అసమతుల్యంగా మార్చి జీర్ణవ్యవస్థపై ప్రభావం చూపుతుంది. 6. మసాలా పదార్థాలు కోడిగుడ్డు తిన్న తర్వాత మసాలా అధికంగా ఉన్న ఆహారాలను తినడం జీర్ణక్రియకు హానికరం. గుడ్డుతో పాటు పచ్చిమిర్చి, ఎండుమిరప పౌడర్ వంటి పదార్థాలు తీసుకుంటే గ్యాస్, అసిడిటీ సమస్యలు అధికమవుతాయి. 7. చల్లని నీరు గుడ్డు తిన్న వెంటనే చల్లని నీటిని తాగడం శరీరానికి హాని చేస్తుంది. ఇది జీర్ణవ్యవస్థను ప్రభావితం చేస్తూ కడుపు నొప్పి , అజీర్ణ సమస్యలకు దారితీస్తుంది. "ఏప్త్రఎతీనీతిట: మీకు థైరాయిడ్ సమస్య ఉందా.. అయితే ఈ ఆహారం తీసుకోండి.." ఎందుకు ఈ ఆహారాలను తీసుకోవద్దు? కోడిగుడ్డులోని ప్రోటీన్ జీర్ణమవ్వడానికి ఎక్కువ సమయం పడుతుంది. విభిన్న రకాల ఆహారాలను కలిపి తీసుకోవడం జీర్ణక్రియకు ఆటంకం కలిగిస్తుంది. కొన్ని ఆహారాలు గుడ్లతో కలిపి తింటే ఫుడ్ పాయిజనింగ్ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కోడిగుడ్డు తిన్న తర్వాత కొన్ని ఆహారాలపై శరీరం ప్రతికూలంగా స్పందించి అలర్జీ కారణం కావచ్చు. కోడిగుడ్డులోని పోషకాలు శరీర వేడిని పెంచుతాయి. అదే సమయంలో కొన్ని ఆహారాలు చల్లదనాన్ని కలిగిస్తాయి, ఇది శరీరంలోని సమతుల్యాన్ని దెబ్బతీస్తుంది. సురక్షితమైన పద్ధతులు కోడిగుడ్డు తిన్న 1–2 గంటల తర్వాత మాత్రమే ఇతర ఆహారాలను తీసుకోవడం మంచిది. సహజ శక్తిని అందించే తాజా నీళ్లు లేదా గోరువెచ్చని నీరు తీసుకోవడం శ్రేయస్కరం. గుడ్డుతో పాటుగా తేలికైన ఆహారాన్ని తీసుకోవడం శరీరానికి మేలు చేస్తుంది. కోడిగుడ్డు తిన్న తర్వాత ఏ ఆహారాలను తీసుకోవాలో తెలిశాక, వాటిని దూరంగా ఉంచడం ద్వారా ఆరోగ్య సమస్యలు నివారించవచ్చు. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడం మాత్రమే కాకుండా, శరీరానికి సౌకర్యాన్ని కలిగించడంలో కూడా ఉపయోగపడుతుంది. ఆహారపు అలవాట్లను సరైన పద్ధతిలో పాటించి ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించండి.

# చలికాలం అని వేడినీటి స్నానం చేస్తున్నారా?




చలికాలంలో చలిగా ఉంటుందని దాదాపుగా అందరూ వేడినీటి స్నానం చేస్తుంటారు. అయితే వేడినీటి స్నానం చేయడం మంచిదేకానీ దీనివల్ల లాభాలతోపాటు నష్టాలు కూడా ఉన్నాయి. ఆయుర్వేద వైద్యులు చెబుతున్నదాని ప్రకారం ఏ కాలమైనా చన్నీళ్ల స్నానం ఎంత ఎక్కువసేపు చేస్తే అంత మంచిది. అయితే చలికాలంలో చలిని భరించలేనివారు వేడినీటితో చేస్తారు. దీనివల్ల కలిగే లాభాలు, నష్టాలను తెలుసుకుందాం. వేడినీటి స్నానం చేయడం వల్ల కలిగే లాభాలు శరీరం వేడెక్కుతుంది: చలికాలంలో శరీరం వేడెక్కడానికి ఇది సహాయపడుతుంది. కండరాల నొప్పులు తగ్గడం: వేడి నీరు కండరాలను సడలిస్తుంది. మనశ్శాంతి: వేడినీటి స్నానం చేయడం వల్ల మనసు ప్రశాంతంగా ఉంటుంది. నిద్ర మెరుగుపడుతుంది: వేడి నీరు నిద్రను ప్రేరేపిస్తుంది. "ఈ నూనెలు కలిపి రాయండి... జుట్టు తాటిచెట్టులా పెరుగుతుంది!" వేడినీటి స్నానం చేయడం వల్ల కలిగే నష్టాలు: చర్మం పొడిబారడం: వేడి నీరు చర్మంలోని నూనెను తీసేసి పొడిగా చేస్తుంది. దీనివల్ల దురద, చికాకు, పగుళ్లు ఏర్పడతాయి. చర్మం ఎర్రబడటం: అధిక ఉష్ణోగ్రత చర్మాన్ని ఎర్రబడేలా చేస్తుంది. చర్మం దురద: చర్మం పొడిబారడం వల్ల దురద రావచ్చు. చర్మం చికాకు: కొంతమందికి వేడి నీటివల్ల అలర్జీ వస్తుంది. జుట్టు పాడవుతుంది: వేడి నీరు జుట్టును పొడిగా చేసి, జుట్టు రాలడానికి కారణమవుతుంది. కండరాల నొప్పులు: వేడి నీరు కండరాలను సడలిస్తుంది. కానీ అధికంగా వేడి నీటిని ఉపయోగించడం వల్ల కండరాలు బిగుతుగా మారి నొప్పులు వస్తాయి. గుండెకు సంబంధించిన సమస్యలు: వేడి నీటి స్నానం వల్ల గుండెకు సంబంధించిన సమస్యలు ఉన్నవారికి అధిక రక్తపోటు వచ్చే ప్రమాదం ఉంది. గోరువెచ్చని నీరు వాడాలి గోరువెచ్చని నీరు: చాలా వేడి నీరు కాకుండా, గోరువెచ్చని నీరు స్నానానికి ఉపయోగించడం మంచిది. మాయిశ్చరైజర్: స్నానం చేసిన తర్వాత మాయిశ్చరైజర్ ఉపయోగించాలి. అధిక సమయం వేడినీటిలో ఉండొద్దు. అయితే చర్మ సమస్యలు ఉన్నవారు వైద్యుని సలహా తీసుకోవడం మంచిది.

## నిద్రపోయే ముందు గ్లాసు వేడి నీళ్లు తాగితే చాలు.. మీ శరీరంలో ఊహించని మార్పులు తథ్యం!

వేడి నీళ్లు తాగడం మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ముఖ్యంగా రాత్రి నిద్రపోయే ముందు వేడి నీళ్లు తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఇది మన పూర్వీకుల నుండి వస్తున్న ఒక సాంప్రదాయం. ఈ ఆచారం వెనుక శాస్త్రీయ కారణాలు కూడా ఉన్నాయి. ఇది జీర్ణవ్యవస్థ మెరుగుపరుస్తుంది, శరీర శుభ్రత, మెరుగైన నిద్రను, బరువు తగ్గడంలో సహాయపడుతుంది. దీన్ని దైనందిన అలవాటుగా చేసుకుంటే మీ ఆరోగ్యాన్ని మరింత మెరుగుపరుస్తుంది. 1. జీర్ణశక్తి మెరుగుపరుస్తుంది వేడి నీరు జీర్ణవ్యవస్థను స్నిగ్ధంగా ఉంచడంలో సహాయపడుతుంది. భోజనం తర్వాత వేడి నీరు తాగడం ఆహారం సులభంగా జీర్ణమవ్వడానికి ఉపయోగపడుతుంది. ఇది అసిడిటీ, అపచయం, గ్యాస్ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. "కామపిచాచి ఆంటీతో టెక్కీకి లింక్, పోర్న్ వీడియో యాంగిల్స్ లో ?, ఓపికలేదని ఏం చేశాడంటే ! " 2. శరీర డిటాక్సిఫికేషన్ వేడి నీరు శరీరంలో ఉన్న విషపదార్థాలను బయటకు తీయడంలో సహాయపడుతుంది. నిద్రకు ముందు వేడి నీటిని తాగడం ద్వారా రాత్రంతా శరీరం శుభ్రపరచే ప్రక్రియ చురుకుగా సాగుతుంది. తద్వారా శరీరం ఆరోగ్యవంతంగా ఉంటుంది. 3. మెరుగైన నిద్ర వేడి నీరు శరీరాన్ని సేదతీరి చేస్తుంది. ఇది కండరాల ఉపశమనానికి తోడ్పడుతుంది, తద్వారా నిద్రలో రాత్రంతా ప్రశాంతత పొందవచ్చు. ఆందోళన లేదా ఒత్తిడి ఉన్నప్పుడు వేడి నీటిని తాగడం అనేది నిద్రను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. 4. బరువు తగ్గడంలో సహాయం వేడి నీరు మెటబాలిజాన్ని వేగవంతం చేస్తుంది. రాత్రి వేడి నీటిని తాగడం శరీరంలో కొవ్వు కరుగుదలకు సహాయపడుతుంది. ఇది ఆకలిని నియంత్రించడం ద్వారా తిన్న ఆహారాన్ని సమతుల్యంగా శరీరం పచించుకునేలా చేస్తుంది. "నైట్ షిఫ్ట్ చేస్తే ఏమౌతుందో తెలుసా..?" ఖనీలివతీవట ఃఎ 5. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది వేడి నీరు అతిసున్నితమైన జీర్ణవ్యవస్థకు మేలు చేస్తుంది. రాత్రి వేడి నీరు తాగడం మలబద్ధకాన్ని తగ్గించడంలో మరియు మరునాడు తెల్లవారుజామున శుభ్రత సులభంగా జరగడంలో సహాయపడుతుంది. 6. రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది వేడి నీరు రక్తనాళాలను విస్తరించి, రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది. ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, రాత్రి సమయంలో శరీరానికి సరైన ఆక్సిజన్ సరఫరా కల్పించడంలో సహాయపడుతుంది. 7. చర్మానికి మేలు వేడి నీరు చర్మానికి ఆంతరంగిక శుభ్రతను అందిస్తుంది. రాత్రి వేడి నీటిని తాగడం ద్వారా చర్మానికి తేమ అందుతుంది, అలాగే చర్మం ప్రకాశవంతంగా, ఆరోగ్యవంతంగా కనిపిస్తుంది. "రాత్రి భర్తతో సినిమాకు వెళ్లిన భార్య, ప్రియుడిని పిలిపించి ?, మిడ్ నైట్ మసాలతో ఫినిష్ చేసింది ! " 8. గ్లాండ్ ఫంక్షన్‌లో సహాయపడుతుంది వేడి నీరు గ్లాండ్‌ల పనితీరును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది ముఖ్యంగా థైరాయిడ్ గ్లాండ్, అదేసమయంలో ఇతర ముఖ్యమైన హార్మోన్ ఉత్పత్తిని సమతుల్యం చేస్తుంది. వేడి నీరు తాగే పద్ధతి – జాగ్రత్తలు నీటిని సుమారు 40–50ళీఅ చల్లబడిన తర్వాత తాగాలి. వేడి నీటిలో లెమన్ జ్యూస్ లేదా తేనె కలపడం వల్ల అదనపు ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. నీరు తాగిన తర్వాత వెంటనే పడుకోకుండా కొన్ని నిమిషాలు కూర్చోవడం మంచిది. నీరు అత్యధిక వేడి ఉండకూడదు, అది నోటికి లేదా జీర్ణవ్యవస్థకు హాని చేస్తుంది. మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు లేదా ప్రత్యేక పరిస్థితుల్లో ఉన్నవారు డాక్టర్ సలహా తీసుకోవాలి.వేడి నీటిని అధిక పరిమాణంలో తాగడం కూడా శరీరానికి ఇబ్బందిని కలిగించవచ్చు. గమనిక: ఈ సమాచారం కేవలం సాధారణ సమాచారం కోసం మాత్రమే. ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటే, వైద్యుని సలహా తీసుకోవడం మంచిది.






# థియేటర్లో బందుపై క్లారిటీ ఇచ్చిన తెలుగు ఫిలిం ఛాంబర్



ఇటీవల కాలంలో ఇరు తెలుగు రాష్ట్రాలలోనూ థియేటర్లు బందు కాలు ఉన్నాయని వార్తలు వినిపిస్తూనే ఉన్నాయి. డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు, నిర్మాతల మధ్య ఈ చర్చలు గత కొన్ని రోజులుగా జరుగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో వివిధ రకాల వార్తలు బయటకు వస్తుండగా దీనిపై ఫిలిం ఛాంబర్ ఓ స్పష్టత ఇచ్చింది. ఈ సందర్భంగా తెలుగు ఫిలిం చాంబర్ కార్యదర్శి కేఎల్ దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ "ఇటీవల వినిపిస్తున్న కొన్ని వార్తలను బేస్ చేసుకుని ఈ మీటింగ్ పెట్టడం జరిగింది. దీనికై ఉదయం 11 గంటల నుండి ఫిలిం ఛాంబర్ లో ఒక మీటింగ్ నిర్వహించాము. ఈ మీటింగ్ కు రెండు తెలుగు రాష్ట్రాల ప్రముఖ నిర్మాతలు, ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు హాజరయ్యారు. ప్రస్తుతం థియేటర్ల పరిస్థితిపై ఉన్న కొన్ని సమస్యల గురించి చర్చలు జరగాయి. మే 1వ తారీకు నుండి థియేటర్లు మూతపడతాయని వార్త బయటకు వెళ్ళింది. కానీ అలా థియేటర్లు మూసి వేయడం అనేది జరగడం లేదు. అది పూర్తిగా ఊహాగానం మాత్రమే. ఈనెల 30వ తేదీన ఈసీ మీటింగ్ ఉండబోతుంది. ఆరోజు మూడు సెక్టార్లకు నుండి ఒక కమిటీ నిర్మించబోతున్నాము. ఓ నిర్ణీత సమయంలోనే ఈ సమస్యకు పరిష్కారం వచ్చేలా ఆ కమిటీ పని చేయబోతుంది. దీనికి సంబంధించిన ఎటువంటి వార్తలేనా ఫిలిం ఛాంబర్ ఇంకా అనుసంధాన సంస్థల నుండి బయటకు వస్తే కేవలం ఆ వార్తలను మాత్రమే ప్రచారం చేయండి. అంతేకానీ బయటనుండి వేరే ఇతర వార్తలు ఏమైనా వస్తే వాటిని దయచేసి నమ్మకండి, ప్రచారం చేయకండి. ఎందుకంటే అటువంటి అబద్ధపు వార్తలు కేవలం చిత్ర పరిశ్రమలో అనవసరమైన ఆటంకాలు తీసుకొస్తున్నాయి. అలాగే ఈ విషయంపై అవసరమైతే ప్రభుత్వంతో కూడా మాట్లాడతాము. గతంలో కూడా కొన్ని సమస్యలకు ప్రభుత్వంతో కూర్చుని చర్చించడం జరిగింది. అదేవిధంగా ఇప్పుడు కూడా చర్చించబోతున్నాము. చిత్ర పరిశ్రమలో ఎటువంటి కష్టాలు వచ్చిన బయట వారు ఎవరు వచ్చి ఆ కష్టాల నుండి బయటకి తీసుకున్నారు. కేవలం ఇండస్ట్రీ మాత్రమే ఆ కష్టాలను స్వయంగా బయట పడుతుంది. అలాగే ఏదో ఒక సినిమాను టార్గెట్ చేసి థియేటర్లు బంద్ చేస్తున్నారు అనే వార్తను పూర్తిగా ఖండిస్తున్నాము. ఇండస్ట్రీకి మంచి జరిగే విధంగానే ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా ఈ సమస్యల నుండి బయట పడి ముందుకు వెళ్తాము" అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసన్నకుమార్, శ్రీధర్, సుధాకర్ రెడ్డి, శివ ప్రసాద్ రావు, కేల్ దామోదర్ ప్రసాద్, భరత్ భూషణ్, వెంకటేశ్వరరావు, సునీల్ నారంగ్, అనుపం రెడ్డి, భరత్ చౌదరి, టి ఎస్ రాంప్రసాద్, సి కళ్యాణ్, ముత్యాల రామదాస్, ఎం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆ యువ హీరో మీద ఆశలు పెట్టుకున్న బేబమ్మ..!



తొలి సినిమా ఉప్పెనతో సెన్సేషనల్ హిట్ అందుకున్న కృతి శెట్టి ఆ హిట్ తో సూపర్ క్రేజ్ అందుకోగా ఆ నెక్స్ట అరడజను అవకాశాలు అందుకుంది. ఉప్పెన తర్వాత శ్యామ్ సింగ రాయ్, బంగార్రాజు సినిమాలు పర్వాలేదు అనిపించగా ఆ తర్వాత చేసిన సినిమాలన్నీ కూడా నిరాశ పరిచాయి. అదేంటో మొదటి రేంజ్ హిట్ కృతి శెట్టి చేసిన ఏ సినిమా అందుకోకపోవడంతో అమ్మడికి అవకాశాలు కూడా రాకుండా అయిపోయింది. లాస్ట్ ఇయర్ శర్వానంద్ తో మనమే సినిమా చేసినా లాభం లేకుండా పోయింది. ప్రస్తుతం కృతి శెట్టి చేతిలో ఉన్న సినిమా ఒ.ఎ.ఐ ఒక్కటే. తమిళ యూత్ స్టార్ ప్రదీప్ రంగనాథ్ హీరోగా విఘ్నేష్ శివన్ డైరెక్షన్ లో తెరకెక్కుతున్న సినిమా అది. ఆ సినిమా మీదే బేబమ్మ ఆశలన్నీ పెట్టుకుంది. లవ్ టుడే, డ్రాగన్ సినిమాలతో ప్రదీప్ సినిమాలన్నీ యూత్ ఫుల్ హిట్లుగా మారుతున్నాయి. ఒ.ఎ.ఐ సినిమా కూడా ఇదే రేంజ్ లో ఉంటుందని అంటున్నారు. ప్రదీప్ చేస్తున్న సినిమాల్లో హీరోయిన్స్ కి కూడా సూపర్ క్రేజ్ ఏర్పడుతుంది. లవ్ టుడేతో ఇవానా గ్రాండ్ సక్సెస్ అందుకుని టాప్ లీగ్ లోకి వెళ్లగా డ్రాగన్ తో కయదు లోహర్ కి క్రేజ్ పెరిగింది. ఇక అదే దారిలో కృతి శెట్టికి కూడా లక్ కలిసి వస్తుందని ఆశిస్తున్నారు. ఎల్.ఐ.కె లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ అంటూ రాబోతున్న ఈ సినిమా కథ కూడా డిఫరెంట్ గా ఉండబోతుందని టాక్. దామోదర ప్రసాద్ యూత్ ఫుల్ సినిమాలతో ప్రదీప్ రంగనాథ్ చేస్తున్న ప్రయత్నాలన్నీ కూడా సూపర్ సక్సెస్ అందుకుంటున్నాయి. ఒ.ఎ.ఐ కూడా అదే దారిలో హిట్ పడితే కృతి శెట్టికి ఒక పెద్ద రిలీఫ్ వచ్చినట్టు అవుతుంది. మరి బేబమ్మకి ఈ సినిమా ఎంత లక్ అవుతుంది అన్నది చూడాలి. వరుస హిట్లు పడుతుంటే ఛాన్స్ లు వస్తాయి కానీ ఫ్లాపుల వల్ల అవకాశాలు మిస్ అవుతాయి. ప్రదీప్ ఎల్.ఐ.కె తో పాటు తమిళంలో కృతి శెట్టి జీనీ సినిమా కూడా చేస్తుంది. ఈ రెండు సినిమాల మీదే అమ్మడు కెరీర్ ఆధారపడి ఉ ందని చెప్పొచ్చు.తెలుగు, తమిళ్ మాత్రమే కాదు మలయాళంలో కూడా ప్రయత్నాలు చేస్తుంది కృతి శెట్టి. ఆల్రెడీ అక్కడ టోవినో థామస్ తో ఏ.ఆర్.ఎం సినిమా చేసింది బేబమ్మ.

# లండన్ ప్రిన్సెస్‌తో టాలీవుడ్ దర్శకుడు టాలీవుడ్



టాలీవుడ్ దిగ్గజ దర్శకుల జాబితాలో సుకుమార్ పేరు ముందు వరుసలో ఉంటుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. కెరీర్ ఆరంభం నుంచి విభిన్నమైన సినిమాలను రూపొందించడం ద్వారా సుకుమార్ టాప్ స్టార్ డైరెక్టర్‌గా నిలిచిన విషయం తెల్సిందే. అత్యధిక పారితోషికం తీసుకునే దర్శకుడిగానూ సుకుమార్ నిలిచాడు. పుష్ప 2 సినిమాతో ఇండియాస్ టాప్ డైరెక్టర్‌గా సుకుమార్ నిలిచారు. పుష్ప 2 ఏకంగా రూ.1800 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. అందుకే సుకుమార్ తదుపరి సినిమా కోసం ఆయన అభిమానులు మాత్రమే కాకుండా దేశ వ్యాప్తంగా సినీ ప్రేమికులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.సుకుమార్ తదుపరి సినిమా చరణ్ తో చేయబోతున్నాడు. పుష్ప 2 సినిమా తర్వాత బ్రేక్ తీసుకుని హాలీడేస్‌ను సుకుమార్ ఎంజాయ్ చేస్తున్నాడు. గత కొన్ని నెలలుగా విదేశాల్లోనే టైమ్ స్పెండ్ చేస్తూ ఫ్యామిలీతో ఎంజాయ్ చేసుకున్న సుకుమార్ తాజాగా లండన్‌లో ప్రత్యక్ష్యం అయ్యాడు. శుక్రవారం రాత్రి లండన్‌లోని విండ్సర్ కాజిల్‌లో ఏర్పాటు చేసిన ప్రెసిడెంట్స్ కౌన్సిల్ డిన్నర్ కార్యక్రమంలో సుకుమార్ సతీ సమేతంగా పాల్గొన్నాడు. ఆ సమయంలో లండన్ ప్రిన్సెస్ రాయల్ అన్నేను సుకుమార్ కలిశాడు. ఆ సమయంలో రాయల్ అన్నేతో సుకుమార్ దంపతులు మాటమంతి ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఆమెతో కలిసి సుకుమార్ దంపతులు నవ్వులు చిందిస్తున్న ఫోటోలు సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతున్నాయి. దామోదర ప్రసాద్ దర్శకుడిగా ప్రసిద్ది గాంచిన సుకుమార్‌కి ఈ అరుదైన గౌరవం దక్కింది. ఇండియన్ సినిమా ఇండస్ట్రీకి చెందిన అతి సుకుమార్‌కి ఈ గౌరవం దక్కడం మొత్తం ఇండియన్ సినిమాకు దక్కిన గౌరవంగా భావించాలి. సుకుమార్ సొంతం చేసుకున్న ఈ అరుదైన గౌరవంను ఆయన ఫ్యాన్స్ ఎంజాయ్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో ప్రస్తుతం ఈ ఫోటోలను వారు తెగ షేర్ చేస్తున్నారు. అయితే ఎందుకు సుకుమార్ ఈ భేటీకి హాజరు అయ్యాడు, ఎలా ఆయనకు ఆహ్వానం దక్కిందని కొందరు కామెంట్ చేస్తున్నారు. ఇలాంటి ప్రెసిడెంట్స్ డిన్నర్‌కి డబ్బులు పెట్టుకుని మరీ కొందరు వెళ్తు ఉంటారని, సుకుమార్ ఎలా వెళ్లి ఉంటారని కొందరు సోషల్ మీడియాలో కామెంట్ చేస్తున్నారు. ను రెండు పార్ట్‌లుగా తీయడం కోసం దాదాపు ఐదేళ్ల సమయం తీసుకున్న సుకుమార్ తన తదుపరి సినిమాను రామ్ చరణ్ తో తీసేందుకు రెడీ అవుతున్నాడు. వచ్చే ఏడాదిలో సినిమా పట్టాలెక్కే అవకాశాలు ఉన్నాయి. సుకుమార్, రామ్ చరణ్ కాంబోలో ఇప్పటికే రంగస్థలం సినిమా వచ్చిన విషయం తెల్సిందే. ఆ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. అందుకే మరోసారి వీరి కాంబోలో మూవీ వస్తే కచ్చితంగా సూపర్ హిట్ అవుతుందనే విశ్వాసంను మెగా ఫ్యాన్స్ వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం రామ్ చరణ్ 'పెద్ది' సినిమాలో నటిస్తున్నాడు. సుకుమార్ శిష్యుడు బుచ్చిబాబు పెద్ది సినిమాను రూపొందిస్తున్నాడు. పెద్ది తర్వాత చరణ్, సుకుమార్ కాంబో మూవీ పట్టాలెక్కే అవకాశాలు ఉన్నాయి.



# మూడు సినిమాల కంటెంట్ తో గేమ్ ఛేంజర్ గేమ్ ఛేంజర్

ఆర్ఆర్ఆర్ తర్వాత రామ్ చరణ్ శంకర్ తో సినిమా చేస్తున్నాడని తెలియగానే ఫ్యాన్స్ అంతా ఎంతో ఆనందించారు. కానీ ఆ తర్వాత గేమ్ ఛేంజర్ సినిమా షూటింగ్ పలు కారణాల వల్ల లేటవుతూ రావడంతో ఫ్యాన్స్ కు సినిమాపై ఇంట్రెస్ట్ పూర్తిగా తగ్గిపోయింది. శంకర్ సినిమా అంటే ఈ తలనొప్పి సహజమనుకున్నారంతా. ఆఖరికి మూడేళ్ల తర్వాత సినిమా రిలీజైంది. గేమ్ ఛేంజర్ సినిమా రిలీజయ్యాక అసలు చరణ్ ఈ సినిమా ఎలా చేశాడా అని అందరూ షాకయ్యారు. ఈ ఏడాది సంక్రాంతికి రిలీజైన గేమ్ ఛేంజర్ అతి పెద్ద డిజాస్టర్ గా మిగిలి నిర్మాత దిల్ రాజుకు చాలానే నష్టాన్ని మిగిల్చింది. అయితే ఈ సినిమా కోసం శంకర్, దిల్ రాజుతో చాలానే ఖర్చు పెట్టించాడు. ఒక బడ్జెట్ అనుకుని మొదలుపెట్టిన గేమ్ ఛేంజర్ చివరకు ఎక్కడికో వెళ్లి ఆగింది. శంకర్ సినిమాకు ముందు చెప్పిన దానికంటే ఎక్కువే బడ్జెట్ అవుతుందనేది అందరికీ తెలిసిన



విషయమే. ప్రతీ సీన్‌కీ శంకర్ విపరీతంగా ఖర్చు పెట్టించే శంకర్, ఈ సినిమా కోసం కూడా అంతే ఖర్చు పెట్టించాడు. అయితే అన్ని సినిమాల కంటే శంకర్ గేమ్ ఛేంజర్ నిర్మాతతో ఎక్కువ ఖర్చు పెట్టించాడని రీసెంట్ గా బయటికొచ్చిన ఓ విషయం స్పష్టం చేస్తుంది. ఆ విషయం ఏంటంటే శంకర్ గేమ్ ఛేంజర్ సినిమాను ఏకంగా ఏడున్నర గంటల నిడివితో తీశాడట. ఆ విషయాన్ని ఆ సినిమాకు ఎడిటర్ గా వర్క్ చేసిన షమీర్ మహమ్మద్ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించాడు. ఎడిటింగ్ టేబుల్ దగ్గరకు సినిమాకు సంబంధించిన ఫైనల్ రష్ దాదాపు ఏడున్నర గంటలు వచ్చిందని, దాన్ని మూడు గంటలకు ఎడిట్ చేశానని చెప్పాడు. దామోదర ప్రసాద్ అయితే తర్వాత కొన్ని పర్సనల్ రీజన్స్ వల్ల షమీర్ గేమ్ ఛేంజర్ నుంచి తప్పుకోగా, ఆ తర్వాత మరో ఎడిటర్ దాన్ని మరింత ట్రిమ్ చేశాడు. షమీర్ చెప్పిన దాన్ని బట్టి శంకర్ గేమ్ ఛేంజర్ సినిమాను మూడు సినిమాలకు సరిపోయో ఫుటేజ్ ను తీశాడంటే ఎడిటింగ్ లో ఎంత ఫుటేజ్ పోయిందో అర్థమవుతుంది. గేమ్ ఛేంజర్ రిలీజయ్యాక అందులో పని చేసిన చాలా మంది సినిమాలో మా సీన్స్ అన్నీ ఎడిటింగ్ లో కట్ చేశారని కూడా చెప్పారు. ఎడిటింగ్ లో నాలుగున్నర గంటల సినిమాను తీసేశారంటే ఈ సినిమాకు దిల్ రాజు తో శంకర్ ఎంత బడ్జెట్ పెట్టి వేస్ట్ చేయించాడో అర్థం చేసుకోవచ్చు.







Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**